వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 151 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | నవంబర్ 2024 | వెల : రూ 10/-



## దేశంలో ఇక బుల్డోజర్ న్యాయం చెల్లదు


ఈ చర్య పూర్తిగా చట్ట విరుద్ధం

- జడ్జిలా వ్యవహరించే అధికారం లేదు
- ఇది రాజ్యాంగ ఉల్లంఘన కిందకే వస్తుంది
- నిందితులు అయినంత మాత్రాన ఇళ్లు కూల్చేస్తారా
- రాష్ట్రాల బుల్డోజర్ న్యాయంపై సుప్రీం ఆగ్రహం
- చర్యలు తీసుకునే అధికారులపై పెనాల్టీ
- ఆక్రమణదారులకు తీర్పు వర్తించదు
- సుప్రీం ధర్మాసనం కీలక తీర్పు...

న్యూఢిల్లీ,

బుల్డోజర్ల న్యాయంపై సుప్రీంకోర్టు బుధవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఎగ్జిక్యూటివ్ అధికారులు న్యాయ పక్రియను తమ చేతుల్లోకి తీసుకోవడం సరికాదని సుప్రీంకోర్టు తెలిపింది. నిందితులను దోషిగా చిత్రీకరించలేమని, దాని ఆధారంగా వాళ్ల ప్రాపర్టీలను నాశనం చేయడం సరికాదని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. కేవలం నిందితులో లేక దోషులో అయినంతమాత్రానా, వాళ్ల ఇండ్లను కూల్చడం రాజ్యాంగవ్యతిరేకమే అవుతుందని సుప్రీంకోర్టు చెప్పింది. వివిధ నేరాల్లో నిందితులుగా ఉన్న వారి

-మిగతా 3 లో



## ఇక ప్రాంతీయ భాషల్లోనూ వైద్యవిద్య

- దేశీయంగా మరో 75వేల మెడికల్ సీట్ల పెంపు
- పేదలకు ఆరోగ్యం చేరువ చేయాలన్న లక్ష్యం
- దర్బంగా ఎయిమ్స్ శంకుస్థాపనలో ప్రధాని మోడీ

పాట్నా,

త్వరలోనే హిందీ సహా పలు భారతీయ భాషల్లో వైద్య విద్య అందుబాటు లోకి వస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇందుకోసం ప్రయత్నాలు ప్రారంభించామని అన్నారు. దేశీయ భాషల్లో వైద్యవిద్య వల్ల సామాన్యలుకు అందుబాటులోకి రావడమే గాకుండా, వైద్య సేవల్లో నాణ్యత

-మిగతా 3 లో



## 21, 22 తేదీల్లో రాష్ట్రపతి పర్యటన

అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్,

ఈ నెల 21, 22 తేదీల్లో రెండు రోజులపాటు నగరంలో భారత రాష్ట్రపతి ముర్ము పర్యటించనున్న నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారుల తో సమావేశమయ్యారు.

-మిగతా 3 లో

## సీఎం రేవంత్‌ది తుగ్లక్ పాలన



- రేవంత్ భరత్ పట్టడం ఖాయం
- వారి అల్లుళ్ల ప్రయోజనాల కోసం ఫార్మా విలేజ్‌లు
- ఫార్మాలా వన్ గురించి కనీస నాలెడ్జ్ కూడా లేదు
- రేవంత్‌పై నిప్పులు చెరిగిన కేటీఆర్

హైదరాబాద్,

సీఎం రేవంత్‌రెడ్డి తుగ్లక్ విధానాల వల్ల రాష్ట్రంలో అయోమయ పరిస్థితులు నెలకొన్నాయని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి.. సీఎం రేవంత్ కుటుంబ సభ్యులపై వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ విధానాల వలనే లగచర్ల ఘటన జరిగిందన్నారు. కొడంగల్ నుంచే సీఎం రేవంత్ రెడ్డి భరతం పడుతామని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిది అరెస్ట్ కాదు..

-మిగతా 3 లో



## కుంచించుకుపోయిన బతుకమ్మకుంట

-వ్యర్థాలతో నింపి ఆక్రమించినట్లు గుర్తింపు

-కూల్చివేతలు ఉండవన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్,

నగరంలోని బతుమ్మకుంట కుంచించుకుపోయింది. వ్యర్థాలతో నింపి ఆక్రమించినట్లు గుర్తించారు. అయితే ఇక్కడి నిర్మానాల జోలికి వెళ్లరాదని హైడ్రా నిర్ణయించింది. అంబర్‌పేటలోని బతుకమ్మ కుంటను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. దాని పునరుద్ధరణపై స్థానికులతో

-మిగతా 3 లో



## మణిపూర్‌లో చల్లారని హింస

మరోమారు కర్ఫ్యూ విధించిన అధికారులు

ఇంఫాల్

మణిపూర్‌లో మళ్లీ హింస చెలరేగడం ఆందోళన కలిగించే అంశం. గత ఏడాదిగా మణిపూర్ ఆందోళనలు కొలిక్కి రావడం లేదు. ఈ క్రమంలో తాజా ఘటనల నేపథ్యంలో పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించినట్లు అధికారులు తెలిపారు. సున్నితమైన ప్రాంతాల్లో

-మిగతా 3 లో



## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారులపాలు

- వారం రోజులుగా కొనుగోళ కేంద్రాల వద్దనే ధాన్యం
- బోనస్ మాట దేవుడెరుగు.. కొనే నాథుడే లేదు
- మాజీ మంత్రి హరీశ్‌రావు


హైదరాబాద్,

క్వింటాల్‌కు రూ. 500 ఇస్తానన్న సీఎం రేవంత్ బోనస్ మాట దేవుడెరుగు.. కనీసం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసే నాథుడే లేదని మాజీ మంత్రి హరీశ్‌రావు

-మిగతా 3 లో

## వికారాబాద్ ఘటనపై ప్రభుత్వం సీరియస్

- కుట్రలు చేసిన బిఆర్ఎస్‌ను వదిలేది లేదు
- ఎవరున్నా కఠినంగా శిక్షించి తీరుతాం
- దాడులతో రాష్ట్రాన్ని అప్రతిష్ట చేసే యత్నం
- దాడిని కెసిఆర్ ఎందుకు ఖండించడం లేదు
- దాడులు చేస్తే మిన్నకుంటామనుకుంటే మూర్ఖత్వమే
- రాష్ట్రంలో పరిశ్రమలు రావడం బిఆర్ఎస్‌కు ఇష్టం లేదు
- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పరిశ్రమాలు రావాల్సిందే
- వేర్వేరుగా ఘాటుగా హెచ్చరించిన భట్టి,కోమటిరెడ్డి, పొంగులేటి



హైదరాబాద్,

వికారాబాద్ ఘటనపై ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సహా పలువురిని అరెస్ట్ చేయగా, పట్నంకు 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ క్రమంలో లగచర్ల గ్రామంలో జరిగిన ఘటనపై దర్యాప్తు వేగవంతం చేసింది. బిఆర్ఎస్‌ను వదిలిపెట్టే ప్రసక్తి లేదని మంత్రులు హెచ్చరించారు. ఇప్పటికే ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు ఘాటు హెచ్చరికలు చేశారు.

-మిగతా 3 లో

# పట్నం నరేందర్‌రెడ్డికి 14 రోజుల రిమాండ్



**హైదరాబాద్**

భారాస నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. వికారాబాద్ జిల్లా లగచర్లలో అధికారులపై దాడి ఘటనలో నరేందర్‌రెడ్డి ప్రమేయం ఉందనే ఆరోపణల నేపథ్యంలో పోలీసులు అరెస్ట్ చేశారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం కొడంగల్ కోర్టులో హాజరుపరిచారు. అనంతరం న్యాయస్థానం అతనికి ఈనెల 27 వరకు రిమాండ్ విధించింది. దీంతో నరేందర్‌రెడ్డిని చర్లపల్లి జైలుకు తరలించనున్నారు. లగచర్ల ఘటనలో మంగళవారం 16 మందిని రిమాండ్‌కు తరలించిన పోలీసుల.. బుధవారం మరో నలుగురిని అరెస్ట్ చేశారు. వీరిలో ప్రధాన నిందితుడు సురేశ్ సోదరుడితో పాటు మరో ముగ్గురు ఉన్నారు.

# బాలికపై సర్పంచ్ అత్యాచారం



**అమరావతి,**

ఏపీలోని కర్నూలు జిల్లాలో దారుణం జరిగింది. 8వ తరగతి చదువుతున్న బాలికపై గ్రామ ప్రథమ పౌరుడు సర్పంచ్‌తోపాటు మరో ఇద్దరు అత్యాచారానికి ఒడిగట్టారు. జిల్లాలోని కోసిగి మండలం కడదొడ్డిలో ఇంట్లో నిద్రిస్తున్న బాలికపై సర్పంచ్ హుసేనితో పాటు మరో ఇద్దరు అత్యాచార యత్నం చేశారు. బాలిక, ఆమె తాత కేకలు వేయడంతో ఆ ముగ్గురు అక్కడి నుంచి పారిపోయారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు సర్పంచ్, మరో ఇద్దరు నిందితులపై పోక్సో కేసు నమోదు చేశారు. నిందితులు పరారీలో ఉన్నారని పోలీసులు వెల్లడించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని గ్రామస్థులు ఆందోలన నిర్వహించారు.

# అధికారులపై దాడి ఘటనలో ఎంతటి వారైనా ఉపేక్షించం

-కసీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

- రైతులను ఇబ్బంది పెడితే మిల్లర్లపై ఎస్మా ప్రయోగిస్తాం

-పత్తి కొనుగోళ్లపై స్పందించని కేంద్రమంత్రులు: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ**

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్‌పై దాడి ఘటనపై సమగ్ర విచారణ జరుపుతున్నామని, దీని వెనుక ఎంత పెద్దవారు ఉన్నా వదిలి పెట్టేది లేదని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కలెక్టర్‌పై దాడిని తీవ్రంగా ఖండించారు. బీఆర్‌ఎస్ నాయకుడు.. పలు కేసుల్లో నిందితునిగా ఉన్న సురేష్ పథకం ప్రకారం అధికారులపై దాడి చేయడం సిగ్గు చేటన్నారు. ఒక ప్రణాళిక ప్రకారం కలెక్టర్‌ను పిలిపించి దాడికి పాల్పడ్డారని చెప్పారు. కాళేశ్వరం, మల్లన్న సాగర్, కొండపోచమ్మ వంటి అవసరం లేని ప్రాజెక్టులకు భూసేకరణ జరిగినప్పుడు ప్రజలకు ఇబ్బంది కలిగినా ప్రభుత్వాన్ని బతిమిలాడారే తప్ప ఏ రోజూ దాడులకు పాల్పడలేదని గుర్తు చేశారు.

**రైతులను ఇబ్బంది పెడితే ఎస్మా**

కొందరు స్వార్థపరులైన మిల్లర్ల కారణంగా ధాన్యం రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఇబ్బంది పెట్టే మిల్లర్లపై ఎస్మా కేసులు పెడతామని మంత్రి హెచ్చరించారు. సహకరించే మిల్లర్లను ప్రోత్సహిస్తామన్నారు. ఇప్పటికే 60 నుంచి 70శాతం ధాన్యాన్ని కొనుగోలు చేశామని, వారం రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పారు. నామమాత్రం 10శాతం బ్యాంక్ గ్యారంటీతో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వం మిల్లర్లతో చెప్పినా, వారు రైతులకు సహకరించకుండా ఇబ్బందులు పెడుతున్నారని, అలాంటి వారిపై అవసరమైతే ఎస్మా కేసులు పెడతామని అన్నారు. పత్తి కొనుగోళ్లపై రైతులు ఇబ్బందులు పడుతున్నా కేంద్ర మంత్రులెవరూ ఈ విషయంపై మాట్లాడం లేదని విమర్శించారు.వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై దాడి చేసినవారికి తాము అండగా ఉంటామనేలా బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటన్నారు.

# లైంగిక దాడి నిందితుడిని బహిరంగంగా ఉరి తీసిన ఇరాన్

**టెహరాన్**

లైంగిక దాడి నిందితుడిని ఇరాన్ బహిరంగంగా ఉరి తీసింది. గత రెండు దశాబ్దాల కాలంలో అనేకమంది మహిళలపై లైంగిక దాడికి పాల్పడి, దోషిగా తేలిన మహ్మద్ అలీ సలామత్ (43) కు ఉరిశిక్షను అమలు చేసినట్టు బుధవారం ప్రభుత్వ మీడియా తెలిపింది. అక్టోబరు ప్రారంభంలో ఇరాన్ సుప్రీం కోర్టు సలామత్ ఉరిశిక్షను ధృవీకరించడంతో మంగళవారం తెల్లవారు జామున హమెదాన్ నగరంలోని శ్మశాన వాటికలో ఈ శిక్షను అమలు చేసినట్లు ఇరాన్ ప్రభుత్వ వార్తా పత్రిక పేర్కొంది. నగరంలో మందుల దుకాణం, జిమ్‌ను నిర్వహించే సలామత్ తమపై లైంగిక దాడికి పాల్పడ్డాడంటూ దాదాపు 200మంది మహిళలు



ఫిర్యాదు చేశారు. గత 20ఏండ్ల కాలంలో ఈ నేరాలకు ఆ వ్యక్తి పాల్పడ్డాడు. ఈ కేసుల్లో చాలావాటిల్లో బాధితులను పెళ్ళి చేసుకుంటానని నమ్మించి లేదా వారితో డేటింగ్ చేసి తర్వాత వారిపై అత్యాచారానికి పాల్పడ్డాడని మీడియా వార్తలు తెలిపాయి. బాధితుల్లో కొందరికి అబార్షన్ మాత్రలు కూడా ఇచ్చాడని ఆరోపణలు వచ్చాయి. ఇరాన్‌లో ఈ మాత్రలు నిషేధం. ఈ ఏడాది జనవరిలో సలామత్‌ను అరెస్టుచేశారు. ఆ వెంటనే వందలాదిమంది మహిళలు నగరంలోని న్యాయశాఖ కార్యాలయం వద్దకు చేరి సలామత్‌కు ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేశారు.

# మరోమారు మహారాష్ట్ర ప్రచారంలో సిఎం రేవంత్

ర్యాలీలు, కార్నర్ మీటింగ్‌లలో పాల్గొనే ఛాన్స్

**న్యూఢిల్లీ,**

రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో వున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోమారు మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొనబోతున్నారు. అక్కడ కాంగ్రెస్ కూటమికి ప్రచారం చేయనున్నారు. ఇప్పటికే ఓ మారు ప్రచయారం నిర్వహించారు. ఢిల్లీలోనే ఉన్న సిఎం బుధవారం రాత్రి మహారాష్ట్రకు చేరుకుంటారు. మంగళవారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఆయన హస్తిన పర్యటనకు బయలుదేరారు. మంత్రివర్గ విస్తరణ, స్థానిక సంస్థల ఎన్నికలు, కుల గణన వంటి కీలక అంశాలపై కాంగ్రెస్ పెద్దలతో చర్చలు జరిగాయి. అనంతరం సీఎం రేవంత్ రాత్రి ఢిల్లీలోనే బస చేశారు. అనంరతం బుధవారం సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రకు బయలుదేరారు. మహారాష్ట్రలో ఇండియా కూటమి తరఫున ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. మహారాష్ట్ర



అసెంబ్లీ ఎన్నికలకు వారం రోజులు మాత్రమే సమయం ఉండడంతో అన్ని పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో తన ప్రచారంలో ముందుకు తీసుకెళ్లిన రేవంత్ రెడ్డికి ఉన్న క్రేజ్‌ను ఉపయోగించుకునేందుకు మహాకూటమి నేతలు సిద్ధమయ్యారు. తెలంగాణ తరహాలో సక్సెస్ మంత్రం సిద్ధం చేయాలని మహా అఘాది నేతలు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రచార వ్యూహాలు, అనుసరించాల్సిన విధివిధానాలను కూటమి నేతలకు వివరించనున్నారు. మహారాష్ట్రలో ర్యాలీలు, రోడ్లు, షోలు, కార్నర్ మీటింగ్‌లకు సంబంధించిన కార్యక్రమాలను నేతలకు సీఎం వివరించనున్నారు. అక్కడ ఎన్నికల ప్రచారంలో కూడా పాల్గొననున్నారు. అనంతరం తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు. మహాకూటమి తరఫున భారీ ర్యాలీలు, రోడ్ షోలు, కార్నర్ మీటింగ్ లు ప్లాన్ చేస్తున్న తరుణంలో వచ్చే వారం సీఎం మరోసారి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి వెళ్లనున్నట్లు విశ్వసనీయ సమాచారం. –

# జమ్ముకశ్మీర్ పెరుగుతున్న ఉగ్ర కార్యకలాపాలు

-స్థానికుల నుంచి సహకారం అందుతుందని సైనికుల అంచనా

-భద్రత కట్టుదిట్టం చేసిన అధికారులు

**జమ్ముకశ్మీర్,**

జమ్మూ కశ్మీర్‌లో విదేశీ ఉగ్రవాదులు పెద్ద ఎత్తున కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఉగ్రవాదుల కార్యకలాపాలతో పాటు రిక్రూట్‌మెంట్‌లు నిర్వహించే పద్ధతుల్లో సైతం మార్పులు కనిపిస్తున్నది. సరిహద్దుల్లోకి చొరబడడం మాని అంతర్గత ప్రాంతాల్లో దాక్కొని దాడులకు తెగబడుతున్నారు. ఉగ్రవాదులకు స్థానికంగా తక్కువ మంది మాత్రమే సహకారం అందిస్తున్నట్లుగా సైన్యం వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రస్తుతం జమ్మూ కశ్మీర్‌లో 119 మంది ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారని నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి. ఇందులో 79 మంది పీర్ పంజాల్‌లో ఉన్నారు. 18 మంది స్థానికులు, 61 మంది పాకిస్థానీ ఉగ్రవాదులు ఉన్నట్లు అంచనా. పీర్ పంజాల్‌కు దక్షిణాన 40 మంది ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారు. ఇందులో 34 మంది పాకిస్థానీలు కాగా.. ఆరుగురు స్థానిక



ఉగ్రవాదులు ఉన్నారు. సమాచారం మేరకు.. ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటివరకు 25 ఉగ్రవాద ఘటనలు రికార్డయ్యాయి. ఈ ఘటనల్లో 24 మంది జవాన్లు అమరులయ్యారు. గతేడాది ఈ సంఖ్య 27గా ఉన్నది. ఈ ఏడాది 61 మంది ఉగ్రవాదులు హతమవగా.. ఇందులో ఇంటీరియర్‌లో 45 మంది.. నియంత్రణ రేఖ వద్ద 16 మంది మరణించారు. ఇందులో 21 మంది పాక్ ఉగ్రవాదులు ఉన్నారు. ఇక నార్తర్న్ కమాండ్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఎంవీ సుచీంద్ర కుమార్ వైట్ నైట్ కార్ప్స్‌ని సందర్శించారు. సైనిక సన్నద్ధతపై సమీక్షించారు. అప్రమత్తంగా ఉంటూ ఉగ్రవాదుల కోసం ఆపరేషన్ ముమ్మరం చేయాలని భద్రతా బలగాలను ఆదేశించారు. ఉగ్రవాదుల ఆచూకీ కోసం సైన్యం ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహిస్తూ వస్తోన్నది. ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో వృత్తి నైపుణ్యం, అప్రమత్తత పాటించాలని నార్తర్న్ కమాండ్ చీఫ్ ఆర్మీని కోరినట్లు ఆర్మీ సోషల్ మీడియా ద్వారా పేర్కొంది. ఈ ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడేందుకు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా.. ఆదివారం కిష్త్వార్‌లోని కేష్వాన్ అడవుల్లో ఉగ్రవాదులతో ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో ఆర్మీ స్పెషల్ ఫోర్సెస్‌కు చెందిన జేసీఓ రాకేశ్‌కుమార్ వీరమరణం పొందిన విషయం తెలిసిందే. అలాగే, మరో ముగ్గురు సైనికులు గాయపడ్డారు.

# కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు తప్పుడు ప్రకటనలు ఇవ్వకూడదు

--మౌలిక సదుపాయాలు కచ్చితంగా ఉండాలి

-- కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు

న్యూఢిల్లీ

కోచింగ్ రంగంలో వినియోగదారుల హక్కులను పరిరక్షించడం, పారదర్శకతను కొనసాగించడం కోసం ఒక ముఖ్యమైన చర్యగా సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సీసీపీఏ) మార్గదర్శకాలు విడుదల చేసింది. కోచింగ్ సెక్టార్‌లో తప్పుదారి పట్టించే ప్రకటనల సమస్యను పరిష్కరించడానికి సమగ్ర మార్గదర్శకాలను జారీ చేసింది. కోచింగ్ సెక్టార్‌లో తప్పుదోవ పట్టించే ప్రకటనల నివారణకు మార్గదర్శకాలపై అప్పటి సీసీపీఏ చీఫ్ కమిషనర్ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేశారు. సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్, ట్రైనింగ్, విద్యా మంత్రిత్వ శాఖ, లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్, నేషనల్ లా యూనివర్సిటీ




(ఎన్‌ఎల్‌యూ) ఢిల్లీలతో కమిటీ ఏర్పాటు చేసింది.

మార్గదర్శకాలుజి

1. కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు తప్పుడు ప్రకటనలు ఇవ్వడం నిషేధం. అందించే కోర్సులు, వాటి వ్యవధి, ఫ్యాకల్టీ అర్హతలు, ఫీజులు, రీఫండ్ విధానాలు. ఎంపిక రేట్లు, విజయ కథనాలు, పరీక్ష ర్యాంకింగ్‌లు, ఉద్యోగ భద్రత వాగ్దానాలు, హామీ ఇస్తూ అడ్మిషన్లు, అధిక పరీక్ష స్కోర్లు, హామీ ఎంపికలు లేదా ప్రమోషన్లు వంటివి నిషేధం.

2. నాణ్యత ప్రమాణాల గురించి తప్పుదారి పట్టించే ప్రాతినిధ్యాలు ఖచ్చితంగా నిషేధం. కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు తమ మౌలిక సదుపాయాలు, వనరులు, సౌకర్యాలను కచ్చితంగా సూచించాలి.

3. కోచింగ్ సెంటర్‌లు విద్యార్థుల పేర్లు, ఫోటోలు లేదా టెస్టిమోనియల్‌లను వారి రాతపూర్వక అనుమతి లేకుండా ప్రకటనలలో ఉపయోగించకూడదు. ముఖ్యంగా విద్యార్థి విజయం సాధించిన తరువాత మాత్రమే ఈ సమ్మతిని పొందాలి. ఒత్తిడిని తగ్గించడానికి ఈ నిబంధన ఉద్దేశించబడింది. ఎందుకంటే తరచుగా ఇటువంటి ఒప్పందాలపై సంతకం చేయడానికి ముందుకొస్తారు.

4. కోచింగ్ సెంటర్‌లు ప్రకటనలలో విద్యార్థి ఫోటోతో పాటు పేరు, ర్యాంక్, కోర్సు వివరాలు వంటి ముఖ్యమైన సమాచారాన్ని బహిర్గతం చేయాలి.

www.prajaswecha.com ప్రజా స్వేచ్ఛ PRAJA SWECHA

# దేశంలో ఇక బుల్డోజర్ న్యాయం చెల్లదు

(మొదటి తరువాయి)

ఇండ్లను అక్రమంగా కూల్చుతున్నారని వేసిన పిటీషన్‌పై సుప్రీంకోర్టు న్యాయవిచారణ చేపట్టింది. జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసుల్లో తీర్పును ఇచ్చింది. నిందితుల ఇండ్లను కూల్చడం రాజ్యాంగ వ్యతిరేకం అని, అలాంటి చర్యలకు పాల్పడిన అధికారులపై పెనాల్టీ వేయాలని కోర్టు సూచించింది. నిందితులు, దోషులకు కొన్ని హక్కులు ఉంటాయని కోర్టు చెప్పింది. ఈ క్రమంలో బుల్డోజర్ల న్యాయంపై దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను జారీ చేసింది. రాత్రికి రాత్రే మహిళలు, చిన్నారులను వీధుల్లో చూడడం సంతోషకరమైన అంశం కాదు అని కోర్టు వెల్లడించింది. ఇండ్లను, అక్రమ ప్రాపర్టీలను ధ్వంసం చేసే ప్రక్రియను వీడియో తీయాలని సుప్రీంకోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. ప్రజాభూమిలో అక్రమ నిర్మాణం చేపడితే తమ ఆదేశాలు ఆ కేసుల్లో అమల్లోకి రావు అని కోర్టు తెలిపింది. వివిధ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల ఆస్తులను బుల్డోజర్లతో కూల్చివేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. అధికారులు ఒక వ్యక్తి దోషి అని తేల్చి చెప్పలేరని, జడ్జిలా వ్యవహరించి నిందితుల స్థిరాస్తులను కూల్చివేయడం తగదని స్పష్టం చేసింది. రాష్ట్రాలు, ఆయా ప్రభుత్వాల అధికారులు మితిమీరి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తే ధిక్కార చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ధర్మాసనం హెచ్చరించింది. కూల్చివేత ప్రక్రియలో నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలితే, ఆ ఆస్తి పునరుద్ధరణకు సంబంధించిన పరిహారాన్ని అధికారుల జీతం నుంచి వసూలు చేయాలని కోర్టు స్పష్టం చేసింది.'కార్యనిర్వాహక అధికారి ఒక వ్యక్తిని దోషిగా ప్రకటించలేరు. ఆ అధికారి న్యాయమూర్తిగా మారి, నిందితుల ఆస్తులను కూల్చివేయాలని నిర్ణయం తీసుకోలేరు. ఏకపక్ష చర్యల నుంచి పౌర హక్కులకు రాజ్యాంగం రక్షణ కల్పిస్తుంది. ఒక సామాన్య పౌరుడి ఇంటి నిర్మాణంలో అతడి ఎన్నో ఏళ్ల శ్రమ, కలలు కలగలిసి ఉంటాయి. దానిలో వారి భవిష్యత్తు, భద్రత ఇమిడి ఉంటుంది. ఆ ఇంట్లో ఒక్కరే నిందితుడు అయినప్పుడు.. అందులో నివసించే మిగతా వ్యక్తులకు ఆశ్రయం లేకుండా ఎలా చేస్తారు..?అలాగే అక్రమకట్టడాల తొలగింపు కోసం ఇంటి యజమానికి 15 రోజుల గడువు ఇవ్వాలి. అంతేగాకుండా మూడు నెలల్లో మున్సిపల్ అధికారులు ఒక డిజిటల్ పోర్టల్‌ను సిద్ధం చేయాలి. ఇప్పటివరకు ఇచ్చిన షోకాజ్ నోటీసులు, అక్రమ నిర్మాణాలపై తుది ఉత్తర్వులకు సంబంధించిన వివరాలు అందులో పొందుపరచాలని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. అయితే, రహదారులు, ఫుట్‌పాత్‌ల మీద, రైలు మార్గాలు, జలాశయాలు, ప్రభుత్వ స్థలాల పరిధిలో నిర్మించిన అక్రమ కట్టడాలకు తమ ఆదేశాలు వర్తించవంటూ మినహాయింపు నిచ్చింది. కాగా ఈ విషయంపై సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ గతంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చర్యల ద్వారా పౌరుల గొంతు నొక్కడం సరైనది కాదని.. చట్టబద్ధమైన పాలన జరుగుతున్న సమాజంలో బుల్డోజర్ న్యాయం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. ప్రజల నివాసాల రక్షణ, భద్రత వారి ప్రాథమిక హక్కుల కిందకు వస్తాయని.. వాటిని కూల్చివేసే అధికారం ప్రభుత్వాలకు ఉండదని ఆయన పేర్కొన్నారు. దీనికి అనుమతిచ్చిన అధికారులపైనా చర్యలు తీసుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా కొద్దికాలంగా 'బుల్డోజర్' చర్యలు హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. ఇది రాజకీయాల్లో కీలక అంశమైంది. బుల్డోజర్ న్యాయం పేరుతో పలు రాష్ట్రాలు ఈ అస్త్రాన్ని ప్రయోగి స్తున్నాయి. యూపీలో తొలుత మొదలైన ఈ ధోరణి.. ఆ తర్వాత ఇతర రాష్ట్రాలకూ పాకింది. దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో వివిధ రాష్ట్రాలు నిందితుల ఇళ్లు, ప్రైవేటు ఆస్తులపైకి బుల్డోజర్లను పంపించడాన్ని ఇప్పటికే పలు మార్లు సుప్రీం కోర్టు తప్పుబట్టింది. నిందితుల ఆస్తులపైకి బుల్డోజర్లను పంపించడం సరికాదని స్పష్టం చేస్తూ, అక్రమంగా ఒక్క కట్టడాన్ని ధ్వంసం చేసినా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడినట్లేననింది.

# ఇక ప్రాంతీయ భాషల్లోనూ వైద్యవిద్య

(మొదటి తరువాయి)

పెరుగుతుందని అన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా లక్ష మెడికల్ సీట్లను జోడించామని.. రాబోయే ఐదేళ్లలో మరో 75 వేల మెడికల్ సీట్లు అందుబాటులోకి తీసుకొస్తామని వైద్య విద్యార్థులకు ప్రధాని హామీ ఇచ్చారు. దేశంలో 1.5 లక్షలకు పైగా ఉన్న 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు' బడుగు బలహీనవర్గాలకు మెరుగైన సేవలందిస్తున్నాయని తెలిపారు. దేశంలో దాదాపు నాలుగు కోట్ల మంది ప్రజలు దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నారన్నారు. దర్భంగా చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీ అక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ప్రధాని మోదీ ఎయిమ్స్ దర్భంగాను ప్రారంభించారు. 1260 కోట్ల రూపాయలతో భాగల్‌పూర్ ఎయిమ్స్‌కు శంకుస్థాపన చేశారు. ఆరోగ్య రంగంలో ప్రధానంగా ఐదు అంశాలపై మా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నిరుపేదలకు మంచి ఆరోగ్య సౌకర్యాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ప్రధాన మంత్రి అన్నారు. దర్భంగా ఎయిమ్స్ బీహార్ ఆరోగ్య రంగంలో భారీ మార్పు తీసుకువస్తుందని ఆయన అన్నారు.దేశప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడం, వారి జీవితాలను సులభతరం చేయడం మా ప్రధాన కర్తవ్యమని ప్రధాని మోదీ అన్నారు. దర్భంగా ఎయిమ్స్ నిర్మాణంతో మిథిలా, కోసి, తిర్హట్ ప్రాంతాలతో పాటు, పశ్చిమ బెంగాల్, అనేక పరిసర ప్రాంతాల ప్రజలకు ఆరోగ్య సౌకర్యాలు ఉంటాయి. పొరుగు దేశం నేపాల్ నుండి వచ్చే రోగులు కూడా ఈ ఆసుపత్రిలో చికిత్స పొందగలరు.దేశంలో ఆరోగ్యానికి సంబంధించి మా ప్రభుత్వం సమగ్ర దృక్పథంతో పనిచేస్తోందని ప్రధాని మోదీ అన్నారు. మా మొదటి దృష్టి వ్యాధి నివారణపై ఉంది. వ్యాధిని సక్రమంగా నిర్ధారించడంపై రెండో దృష్టి, ప్రజలకు ఉచితంగా, చౌకగా వైద్యం అందించడం, వారికి తక్కువ ధరకే మందులు అందజేయడం, వైద్యుల కొరతను అధిగమించడం, చిన్న పట్టణాల్లోనూ అత్యుత్తమ వైద్య సదుపాయాలు కల్పించడం నాల్గవ దృష్టి. దేశంలో ఐదవ దృష్టి ఆరోగ్య సేవల్లో సాంకేతికతను విస్తరించడం ముఖ్యమని అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం దేశంలోని పేదల జీవితాల్లో పెనుమార్పు తెస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఈ పథకం కింద దేశంలో దాదాపు నాలుగు కోట్ల మంది చికిత్స పొందారు. ఆయుష్మాన్ భారత్ పథకం లేకుంటే వీరిలో ఎక్కువ మంది ఆసుపత్రిలో చేరి ఉండేవారు కాదు. ఆయుష్మాన్ యోజన ద్వారా కోట్ల కుటుంబాలు దాదాపు రూ.1.25 లక్షల కోట్లు ఆదా చేశాయని అన్నారు. బిహార్ లోని దర్భంగాలో నిర్వహించిన సభలో ప్రధాని ప్రసంగించారు. దేశవ్యాప్తంగా ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దర్భంగాలో ఎయిమ్స్‌కు ప్రధాని శంకుస్థాపన చేసి, రూ.12,100 కోట్ల విలువైన ప్రాజెక్టులను ఆవిష్కరించారు. బిహార్‌లో నీతీశ్ కుమార్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రధాని ఈ సందర్భంగా కొనియాడారు. ఆటవిక రాజ్యంగా ఉన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు కేవలం తప్పుడు వాగ్దానాలు మాత్రమే చేశాయని.. కానీ రాష్ట్రంలో నీతీశ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పరిస్థితి మెరుగుపడిందని పేర్కొన్నారు. ముందు ముందు రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సీఎం రేవంత్‌ది తుగ్లక్ పాలన


(మొదటి తరువాయి)

కిడ్నాప్ అంటూ వ్యాఖ్యలు చేశారు. సీఎం సొంత అల్లుడు సత్యనారాయణరెడ్డికి చెందిన ఫార్మా కంపెనీ కోసమే ఫార్మా విలేజ్‌ను ఏర్పాటు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. సీఎం అల్లుడు సత్యనారాయణరెడ్డి, అన్న శరత్‌ల ఫార్మా కంపెనీలను విస్తరించటం కోసం ప్రభుత్వం సహకరిస్తోందన్నారు. తన ఏడు ఎకరాల భూమి పోతుందనే కలెక్టర్‌ను సురేష్ అడిగాడని.. సురేష్ అనే వ్యక్తి.. బరాబర్ బీఆర్ఎస్ నాయకుడే అని స్పష్టం చేశారు. "సీఎం రేవంత్ .. వాడో పిచ్చోడు.. ఫార్ములా వన్ ఈ రేసు గురించి ఆయనకేం తెలుసు. నిఘా వ్యవస్థ వైఫల్యం వలనే లగచర్ల ఘటన.. కలెక్టర్ గన్ మెన్లు ఎక్కడ. ప్రభుత్వ కుట్రకు పోలీస్ ఉన్నతాధికారుల బలికావద్దు. కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు సురేష్ పద్ధతిగా.. మర్యాదగా చెప్తే తప్పా. సొంత పార్టీ కార్యకర్తలతో మా నేతలు మాట్లాడితే తప్పా. సురేష్ మమల్ని కలవటం తప్పు అయితే.. రాహుల్ గాంధీ రోజూ తిట్టే అదానీని రేవంత్ కలవటం కూడా తప్పే. హైకోర్టులో పిటిషన్లు వేసి ప్రభుత్వం జడ్జిలను కూడా తప్పుదోవ పట్టిస్తుంది. ఇది ఇందిరమ్మ రాజ్యం కాదు.. ఇందిరా గాంధీ ఎమర్జన్సీ పాలన. రేవంత్ పిచ్చి నిర్ణయాల వలనే కొడంగల్ రగులుతోంది. కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్.. మహారాష్ట్రకు మూటలు మోస్తున్నాడు. రైతులు అక్రమ అరెస్ట్‌లు జరుగుతుంటే సీఎం ఎక్కడ. షోలాపూర్ చౌరాస్తాలో నిలబడినా.. రేవంత్‌ను ఎవరూ గుర్తుపట్టరు" అంటూ వ్యాఖ్యలు చేశారు. కనీసం సతీమణికి కూడా సమాచారం ఇవ్వకుండా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేశారని మండిపడ్డారు. తీవ్రవాదుల మాదిరి రైతులను పొలాల వెంబడి తరుముతున్నారన్నారు. ఫార్మా విలేజ్ వలన వచ్చే లాభమేంటో ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర పెద్దలను తాను కలవటం తప్పు అయితే.. సీఎం గవర్నర్‌ను కలవటం కూడా తప్పే అని అన్నారు. కొడంగల్ రైతులు ఆరేడు నెలలుగా రగులుతున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసి విజ్ఞప్తి చేసినా.. పట్టించుకోలేదని మండిపడ్డారు. ఫార్మా సిటీని రద్దు చేస్తామని పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి అనలేదా అని ప్రశ్నించారు అధికారంలోకి రాగానే ఫార్మా సిటీ రద్దు అని చెప్పి.. మళ్ళీ యూటర్న్ ఎందుకు తీసుకున్నారని నిలదీశారు. హైదరాబాద్ భవిష్యత్తు కోసమే ఫార్మా సిటీ నిర్ణయం తీసుకున్నామని మాజీ మంత్రి చెప్పారు.

# కుంచించుకుపోయిన బతుకమ్మకుంట

(మొదటి తరువాయి)

మాట్లాడారు. నిర్మాణ వ్యర్థాలు పోసి ఆక్రమించడంతో 16 ఎకరాలు ఉన్న బతుకమ్మ కుంట 5.15 ఎకరాలకు కుచించుకుపోయిందని, స్థానికుల విజ్ఞప్తితో చెరువు పునరుద్ధరణ పనులు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. నివాసాలు, నిర్మాణాల జోలికి హైడ్రా వెళ్లదంటూ స్థానికులకు రంగనాథ్ భరోసానిచ్చారు. హైడ్రా కమిషనర్ రాకతో బతుకమ్మ కుంట పరిసరాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసు భద్రత మధ్య రంగనాథ్ బతుకమ్మ కుంటను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.



'బతుకమ్మ కుంటలో కూల్చివేతలు ఉండవు. కుంటను పునరుద్ధరిస్తాం. కూల్చివేతల చేపడతామనే అపోహ స్థానికుల్లో ఉంది. దాన్ని తొలగించేందుకే బతుకమ్మకుంటకు వచ్చాను. ప్రస్తుతమున్న ఐదు ఎకరాల విస్తీర్ణంలోనే పునరుద్ధరణ చేస్తాం. చెరువులోకి వరద నీరు వచ్చే మార్గాలపై అధికారులతో చర్చిస్తాం. హైడ్రాకు నోటీసులు ఇచ్చే అధికారం ఉంది. ఆక్రమణదారులకు హైడ్రా నోటీసులు వెళ్తూనే ఉంటాయని రంగనాథ్ తెలిపారు.

## 21, 22 తేదీల్లో రాష్ట్రపతి పర్యటన

(మొదటి తరువాయి)

కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు మాన్యువల్ ప్రకారం తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ఆమె ఆదేశించారు. పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని అన్నారు. అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు అన్ని వేదికల వద్ద తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ౖ÷ర్ టెండర్లను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. వైద్యారోగ్యశాఖ సహాయక సిబ్బందితోపాటు అర్హులైన వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రాష్ట్రపతి బస చేసే ప్రదేశం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఓంజఆ శాఖను ఆదేశించారు. అన్ని వేదికల వద్ద అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖ ను ఆదేశించారు. డీజీపీ జితేందర్, హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, డీజీ అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ బీ వెంకటేశం, ప్రొటోకాల్ డైరెక్టర్ వెంకట్‌రావు, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హరీశ్, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## మణిపూర్‌లో చల్లారని హింస

(మొదటి తరువాయి)

పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారని, భద్రతా అధికారులు తెలిపారు. మణిపూర్‌లోని జిరిబామ్ జిల్లాలో భద్రతా బలగాలు జరిపిన ఎదురు కాల్పుల్లో 11 మంది సాయుధ గ్రూపు సభ్యులు మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఘటన తర్వాత, ఇంఫాల్‌లోయలో పలు ప్రాంతాల్లో హింసాకాండ చెలరేగిందని, ఇరు వర్గాలకు చెందిన సాయుధ సమూహాలు ఎదురు కాల్పులకు పాల్పడ్డాయని పోలీసులు తెలిపారు. సోమవారం సాయంత్రం ఇంఫాల్ పశ్చిమ, ఇంఫాల్ తూర్పు జిల్లాల్లో వివిధ గ్రామాల నుండి హింసాత్మక ఘర్షణలు నమోదయ్యాయని పేర్కొన్నారు. దీంతో ఈ ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిషేధాజ్ఞలు విధించినట్లు జిల్లా యంత్రాంగం తెలిపింది. అదే సమయంలో తప్పిపోయిన వ్యక్తుల జాడ కోసం ఆపరేషన్ ప్రారంభించినట్లు పేర్కొంది. ఎన్‌కౌటర్‌లో మరణించినవారంతా కుకీ తెగకు చెందినవారని స్థానిక మీడియా వెల్లడించింది. కుకీల హత్యకు నిరసనగా కొండిప్రాంతాల్లోని ఆ తెగ మెజారిటీగా ఉండే ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 5.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు బంద్‌కు పిలుపునిచ్చింది.

## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారులపాలు

(మొదటి తరువాయి)

అన్నారు. హైదరాబాద్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారుల పాలైందని హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని హరీశ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. గతేడాది నల్గొండ జిల్లాలో నాలుగు లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగితే ఈ సంవత్సరం కృష్ణా నదిలో పుష్కలంగా నీళ్లు రావడం వల్ల ఐదున్నర లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. సాగు పెరిగిన కారణంగా నల్గొండ జిల్లాలో ఏడున్నర మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ప్రభుత్వం అంచనా వేసింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల మూడు లక్షల మెట్రిక్ టన్నులు కూడా కొనుగోలు చేసే పరిస్థితి నల్గొండ జిల్లాలో లేదు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ధాన్యం దళారుల పాలయిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. సకాలంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేక, గన్నీ బస్తాలు అందించలేక రైతులను ఇబ్బంది పెడుతున్నారు. రైతులు రూ .1800లకు క్వింటాల్ చొప్పున దళారులకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇస్తున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నేను అడుగుతున్నాను ఎన్నికల ముందు బాండ్ పేపర్ రాసి రైతులకు 500 బోనస్, 15000 రైతుబంధు ఇస్తానని చెప్పి మాట తప్పవా లేదా? రైతుల వడ్ల లోడ్ ఎత్తమంటే మహారాష్ట్రకు నోట్లో కట్టల లోడ్ ఎత్తుతున్నాడు ముఖ్యమంత్రి. నల్గొండ జిల్లాలో 9,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే, రూ. 200 కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉంటే అందులో రూ. 50 కోట్లు మాత్రమే చెల్లించారు. రైతులకు సకాలంలో డబ్బులు అందించే పరిస్థితిలో ప్రభుత్వం లేదని హరీశ్‌రావు తెలిపారు. వడ్లకు మద్దతుధర వస్తలేదని రైతులు మిర్యాలగూడలో రాస్తారోకో చేసిన పరిస్థితి. కొన్న వడ్లకు కూడా విపరీతంగా తరుగు పెట్టి రైతులను తీవ్ర ఇబ్బంది పెడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. నిన్న జగిత్యాల జిల్లా పర్యటనలో అక్కడి రైతులని అడిగితే ఒక కిలో సన్నవడ్లు కూడా కొనలేదని చెప్పారు. ఇప్పటివరకు నల్గొండ జిల్లాలో కూడా ఒక కిలో సన్న వడ్లను కొనలేదు. సన్న వడ్లను కొనే వ్యవస్థ ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ విఫలమైందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

## వికారాబాద్ ఘటనపై ప్రభుత్వం సీరియస్

(మొదటి తరువాయి)

తాజాగా డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి, పొంగులేటిలు ఘాటుగా స్పందించారు. వేర్వేరుగా మాట్లాడుతూ బిఆర్ఎస్ కుట్రలను ఛేదిస్తామని అన్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి చేయించింది బీఆర్ఎస్సేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. దాడులతో రాష్ట్రాన్ని ఏం చేద్దామనుకుంటున్నారని ప్రశ్నించారు. కలెక్టర్‌పై దాడిని బీఆర్ఎస్ ఎందుకు ఖండించలేదని, పదేండ్లుగా సీఎంగా పనిచేసిన కేసీఆర్ దీనిపై మాట్లాడరేంటని భట్టి నిలదీశారు. రాష్ట్రంలో పరిశ్రమలు రావడం బీఆర్ఎస్‌కు ఇష్టం లేదని చెప్పారు. దాడి చేస్తే ఊరుకుంటామని అనుకుంటే మూర్ఖత్వమే అని అన్నారు. ఎవ్వరున్నా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వ్యవహరించడం లేదని, అమాయకులైన ప్రజలను రెచ్చగొట్టి దాడి చేయించారని డిప్యూటీ సీఎం భట్టి ఆరోపించారు. భూమి కోల్పోతున్న రైతుల బాధ తమకు తెలుసని, భూమి కోల్పోయే వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇస్తున్నామని భట్టి చెప్పారు. పారిశ్రామిక అభివృద్ధితోనే రూరల్ ఏరియా అభివృద్ధి చెందుతుందని వివరించారు.

# సంపాదకీయం

## గురివింద సామెత చందంగా కెటిఆర్ వ్యవహారం !

తప్పులెన్నువారు తమ తప్పులెరుగరయా ..అని వేమన ఏనాడో చెప్పాడు. ఇది అచ్చంగా బిఆర్ఎస్ నేతలకు వర్తిస్తుంది. మరీ ముఖ్యంగా కెటిఆర్, హరీష్ రావులకు అచ్చుగుద్దినట్లుగా ఉంటుంది. మొగుణ్ణి కొట్టి మొగుసాలకు ఎక్కిందన్నది సామెత. చేసిన తప్పులన్నీ చేసి..ఇప్పుడు కాంగ్రెస్ మీదపడి ఏడుస్తున్నారు. పదేళ్ల పాపాల గురించి మాట్లాడరు. తమ పాలనలో అవినీతి వ్యవహారాల గురించి సమాధానం చెప్పరు. తమ పాలనలో మల్లన్నసాగర్ రైతులు తిరగబడితే ఎందుకు కేసులు పెట్టారో చెప్పరు. ఖమ్మం జిల్లాలో రైతులపై ఎందుకు కాల్పులు జరిపారో..ఎందుకు బేడీలు వేశారో చెప్పరు. కాళేశ్వరం అవినీతిపైనా మాట్లాడారు. వికారబాద్ జిల్లాలో రైతులను రెచ్చగొట్టిన ఘటనకు సమాధానం చెప్పాలి. నిజానికి ఫార్మా కంపెనీల సృష్ట ప్రదాత కెటిఆర్. దానిని ఎవరూ కాదనలేరు. రైతుల భూములను అడ్డంగా లాక్కుని వ్యాపారం చేయడం ఎవరు చేసినా నిలదీయాల్సిందే. కానీ బిఆర్ఎస్ కాదు. అది ప్రజలకు వదిలేయాలి. అవినీతి నేతలు నీతులు వల్లించడం సరికాదు. ఎందుకంటే బిఆర్ఎస్ గురించి చెప్పుకుంటూ పోతే కోకొల్లలుగా అవినీతి కథలు ఉన్నాయి. కానీ ఎదురుదాడి చేయడం, గగ్గోలు పెట్టడం ద్వారా పదినెలల ప్రభుత్వంలో అవినీతి జరిగిందని అంటున్నారు. నిజంగానే అవినీతి జరిగితే బయటకు లాగుదాం. కానీ పదేళ్ల అవినీతి గురించి చర్చించకుండా..కేవలం పది నెల్లలోనే అవినీతి జరిగిందని చెప్పడం గురివింద సామెతను గుర్తు చేస్తోంది. ముందుగా పదేళ్ల అవినీతిపై ఊరూవాడా చర్చిద్దాం. ఎవరెవరి భూములు పోయాయో, ధరణితో ఎంతమందిని మోసం చేశారో చర్చిద్దాం. అవినీతిపై చర్చలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నేతలు ఎవరున్నా వదిలిపెట్టకుండా ర్చబండ ఏర్పాటు చేస్తే మంచిది. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడం, ఆ తర్వాత పార్టీలోని కొందరు కీలక నేతలు కారు దిగి కాంగ్రెస్‌లో చేరడం వంటి పరిణామాలతో సహజంగానే పార్టీలో కొంత నీరసం ఆవహించింది. ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెల్చుకోక పోవడం కూడా గులాబీ పార్టీకి రాజకీయంగా భారీ దెబ్బ పడింది. ఆ తర్వాత కొద్ది పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మాజీ మంత్రులు పార్టీ మారడంతో కారు పార్టీలో నిస్తేజం నిండింది. మరోవైపు ఎమ్మెల్సీ కవిత అరెస్టు కావడం, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ రాజకీయ మౌనం పార్టీ శ్రేణులను అయోమయానికి గురిచేస్తున్నాయి. ప్రతిపక్ష నేతగా చురుకుగా ఉండాల్సిన కెసిఆర్ ఇంటికే పరిమితం కావడం దారుణం కాక మరోటి కాదు. అధికారం లేకుంటే అసెంబ్లీలో అడుగు పెట్టమన్న రీతిలో కెసిఆర్, జగన్ తీరు ఉంది. ఈ క్రమంలో తమపై అవినీతి కేసుల దాడి పెరగడంతో ఆత్మరక్షణ కోసం బిఆర్ఎస్ విన్యాసాలు చేస్తోంది. ఎదురుదాడిని ఎంచుకుంది. ఇవన్నీ ప్రజలు నమ్ముతారని అనుకుంటే అవివేకం తప్ప మరోటి కాదు. ఇవన్నీ ఎక్కడ మెడకు చుట్టుకుంటాయో అన్న భయంతోనే కెటిఆర్ గత కొద్ది రోజులుగా దూకుడుగా వ్యవహరి స్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావులు ఇద్దరూ అధికార కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు చేస్తున్నారు. అంశాలవారీగా కాంగ్రెస్ ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేల చేరిక విషయంలో న్యాయస్థానంలో సవాల్ విసిరారు. గతంలో ఎమ్మెల్యేలను మరి గొర్రెల్లాగానే కొనుగోలు చేశారా అన్నది చెప్పాలి. నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో వరదలు, రైతుల రుణ మాఫీ, హైడ్రా కూల్చివేతలు, మూసీ ప్రక్షాళన,ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వర్సెస్ ఎమ్మెల్యే అరికలపూడి గాంధీ సవాళ్ల వంటి అంశాలపై గగ్గోలు చేస్తున్నారు. ఇంత ప్రజాస్వామ్యయుతంగా మాట్లాడుతున్నారంటే అది రేవంత్ రెడ్డి సర్కార్ కల్పించిన స్వేచ్ఛ అని చెప్పక తప్పదు. గతంలో జర్నలిస్టులను మాట్లాడనీయలేదు. సోషల్ మీడియా వారిపైనా కేసులు పెట్టారు. వేధింపులు చేశారు. సిఎంను కలవకుండా చేశారు. మంత్రుల దగ్గరకు రాకుండా కట్టడి చేశారు. ఇన్ని మాట్లాడుతున్న కెటిఆర్ తన హయాంలో జరిగిన అవినతి కేసుల గురించి ముందుగా సమాధానం చెప్పాలి. ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో విదేశీ కంపెనీకి అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ రూ.55 కోట్లు నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చారని, ఈ కేసులో ఏసీబీ విచారణ చేస్తోంది. ఈ క్రమంలో కెటిఆర్‌ను ఎసిబి అరెస్టు చేస్తోందని కాంగ్రెస్ మంత్రులు గత కొద్ది రోజులుగా చెబుతున్నారు. అరెస్టుపై గవర్నర్ అనుమతి తీసుకున్నారని త్వరలోనే కేటీఆర్ అరెస్టు అవడం ఖాయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బహిరంగ ప్రకటనలు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మంత్రి కేటీఆర్ ఢిల్లీ యాత్ర అందరినీ ఆకర్షించింది. అరెస్టు నుండి తప్పించుకోవడానికి మోదీ ప్రభుత్వ సాయం కోసమే ఢిల్లీ వెళ్లారని, ఇందుకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటన చేశారు. గతంలో ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవితకు బెయిల్ ఎలా వచ్చిందో కూడా తమ వద్ద ఆధారాలున్నాయని చెప్పడం గమనార్హం. ఇలా తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కిన సమయంలో కేటీఆర్ ఢిల్లీలో కాలుపెట్టడం మరింత సంచలనానికి దారి తీసింది. బిజెపితో బిఆర్ఎస్‌కు లోపాయకారి ఒప్పందం ఉందని అందరికీ తెలిసిదే. బీజేపీ నేతలతో మంతనాలు జరిపేందుకేనా అన్న ఊహాగానాలు చెలరేగాయి. ఈ క్రమంలో తెలంగాణలో తనపై వస్తున్న ఆరోపణల దృష్ట్యా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విధంగా మంత్రి కేటీఆర్ అమృత్ టెండర్ల వ్యవహారన్ని తెరపైకి తెచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి అమృత్ పథకంలో స్కాంకు తెరలేపారని ఆరోపించారు. అమృత్ పథకంలో పనులకు గాను 8888 కోట్ల టెండర్లను పిలిచిన రేవంత్ రెడ్డి తన బావమరిది సృజన్ రెడ్డి కంపెనీ కట్టబెట్టారని కేంద్ర పురపాలక శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఆయనకు అందజేశారు. పార్లమెంట్ సమావేశాల్లోగా రేవంత్ సర్కార్ పై చర్యలు తీసుకోవాలని ఢిల్లీ వేదికగా కేటీఆర్ డిమాండ్ చేశారు. అంతే కాకుండా రెవెన్యూ మంత్రి పొంగులేటికి సంబంధించిన స్కాంలను బయటపెడతానని హెచ్చరించారు. తప్పులేదు. రేవంత్, పొంగులేటిలు తప్పు చేసివుంటే కోర్టుకీడ్చాల్సిందే. అందుకే అందిరి అవినీతిపైనా చర్చ జరగాలి. విచారణ జరగాలి. కేసులు వేయాలి. అందుకు ప్రత్యేక కోర్టుల ఏర్పాటు మాత్రమే పరిష్కారం చేయగలవు.

# ట్రంప్ గెలుపు డెమొక్రాటిక్ పార్టీ పుణ్యమే !

అమెరికా ఎన్నికల ఫలితాలు వెలువడిన తరవాత వెర్మోంట్ రాష్ట్రానికి చెందిన ఇండిపెండెంట్ సెనెటర్ బెర్నీ సాండర్స్ ఒక బహిరంగ లేఖ విడుదల చేశాడు. ఆ లేఖలో మొదటి వాక్యం ఇది
– "శ్రామిక వర్గాన్ని వదిలేసిన డెమొక్రాటిక్ పార్టీని ఇప్పుడు శ్రామిక వర్గం వదిలేయడంలో ఆశ్చర్యమేమీ లేదు". అమెరికా ఎన్నికల ఫలితాలకి ఇంతకంటే క్లుప్తమైన, సంపూర్ణమైన, విశ్లేషణ ఇంకొకటి ఉండదు. అమెరికాలో గత 50 ఏళ్ళుగా సామాన్య మానవుడి జీవన ప్రమాణాలు పతనం చెందుతూ వస్తున్నాయి. ఆదాయ అసమానత పెరిగిపోతూ వస్తోంది. 1950లలో ఒక ఫ్యాక్టరీ కార్మికుడి జీతంతో ఇద్దరు పిల్లలున్న ఒక కుటుంబం మధ్యతరగతి జీవనం గడపగలిగేది. కానీ క్రమంగా మాన్యుఫాక్చరింగ్ ఉద్యోగాలన్నీ అమెరికా కంటే చవక జీవన ప్రమాణాలున్న దేశాలకి తరలిపోయాయి. దాని వల్ల వచ్చిన లాభాలు మాత్రం కొద్దిమంది ధనవంతుల జేబుల్లోకి జేరిపోయాయి. ఇప్పుడు అరవై శాతం మంది అమెరికన్లు ఒక్క నెల జీతం రాకపోయినా రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. 2008లో ఒబామా 'మార్పు తెస్తా'ననే వాగ్దానంతో ఎన్నికలలో నిలబడ్డాడు. మార్పు కోసం జనం ఓటు వేశారు. రిపబ్లికన్ పార్టీ బలంగా ఉన్న ఇండియానా, ఉత్తర కరోలినా వంటి రాష్ట్రాలను కూడా ఒబామా గెలుచుకున్నాడు. కానీ గెలిచిన తరవాత ఆ మార్పు వాగ్దానాన్ని వదిలేశాడు. ఆర్థిక అసమానతలకూ, కార్పొరేట్ల ధనదాహానికీ, రాజకీయాల్లో డబ్బు పాత్రకీ వ్యతిరేకంగా, 2011లో దేశవ్యాప్తంగా లక్షలమంది పాల్గొన్న 'ఆక్యుపై వాల్‌స్ట్రీట్' నిరసనలని అతి క్రూరంగా అణచివేశారు. దివాళా తీసిన పెద్ద పెద్ద కార్పొరేషన్లకి బిలియన్ల డాలర్ల ప్రజాధనాన్ని ఇచ్చి ఆదుకుంది డెమొక్రాటిక్ పార్టీ ప్రభుత్వం. ప్రజాధనాన్ని తీసుకున్న కంపెనీలు కోలుకున్న తరవాత షేర్ మార్కెట్లో లాభ పడ్డాయే గాని, సామాన్య జనానికి గానీ, అప్పులు చేసి మరీ పెద్ద పెద్ద కంపెనీలను ఆదుకున్న ప్రభుత్వానికి గానీ ఏమీ మేలు చేకూరలేదు. ఆర్థిక లోటు మాత్రం పెరిగిపోతూ వచ్చింది. వీటన్నిటి వల్లా అప్పటిదాకా దన్నుగా ఉండిన శ్రామిక జనాలు డెమొక్రాటిక్ పార్టీకి క్రమంగా దూరమవుతూ వచ్చారు. 2016 ఎన్నికలలో ఇండిపెండెంట్ సెనెటర్ బెర్నీ సాండర్స్ డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థిత్వానికి బరిలో నిలబడ్డాడు. అమెరికాలో అసలు ఎన్నికలకి ముందు ప్రైమరీ ఎన్నికలని జరుగుతాయి. ఆ ప్రైమరీలలో ప్రతీ పార్టీ, రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో నిలబడడానికి, తన అభ్యర్థిని ఎన్నుకుంటుంది. 2016 ప్రైమరీలలో బెర్నీ సాండర్స్



ఆర్థిక అసమానతలనీ, కార్పొరేట్ అవినీతినీ, ఫార్మా, ఇన్సూరెన్సు కంపెనీల లాభాపేక్షనీ వ్యతిరేకిస్తూ, ప్రభుత్వం సామాన్య ప్రజల కోసం పనిచేయాలనే నినాదంతో నిలబడ్డాడు. డెమొక్రాటిక్ పార్టీతో విసిగిపోయి, ఎన్నికలకే దూరమైపోయిన సామాన్య జనం లక్షలాదిగా బెర్నీని సమర్థించారు. ముఖ్యంగా యువత బెర్నీని ఆదరించింది. బెర్నీ ర్యాలీలు జనంతో కిటకిటలాడగా, అదే పార్టీలోని బెర్నీ ప్రత్యర్థి హిల్లరీ ర్యాలీలు వెలవెలబోయాయి. మీడియా బెర్నీని వెలివేసినా, ప్రైమరీలలో కొత్త ఓటర్లు ఓటు వేయడానికి డెమొక్రాటిక్ పార్టీ నాయకత్వం అవాంతరాలు సృష్టించినా, కార్పొరేట్ కంపెనీలు మిలియన్ల డాలర్లు హిల్లరీ ప్రచారానికి గుమ్మరించినా, కేవలం సామాన్య జనం ఇచ్చిన 10%-%-20 డాలర్ల విరాళాలతో ప్రచారం చేసిన బెర్నీ 23 రాష్ట్రాలు గెలుచుకున్నాడు. దేశ వ్యాప్తంగా 43 శాతం ఓట్లు సాధించాడు. కానీ, పార్టీ అభ్యర్థిగా నామినేషన్ గెలుచుకున్న హిల్లరీ, బెర్నీ ద్వారా డెమొక్రాటిక్ పార్టీకి వచ్చిన మద్దతుని తన వేపు తిప్పుకోవడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదు. అంతేకాక "గంటకి జీతం కనీసం పదిహేను డాలర్లు ఇవ్వాలి" అనే డిమాండునీబీ అందరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండాలనే డిమాండునీ అవహేళన చేసింది. మొత్తం మీద మళ్ళీ శ్రామిక జనాల్ని నిస్పృహలోకి నెట్టివేసి, ట్రంప్ బూచిని చూపి "నాకు తప్ప ఇంకెవరికి ఓటేస్తారు మీరు" అన్న నిర్లక్ష్యంతో గెలిచిపోతాననుకుంది హిల్లరీ. కానీ శ్రామిక జనాన్ని దూరం చేసుకున్న కారణంగా ట్రంప్ చేతిలో ఓడిపోయింది 2020లో మళ్ళీ చరిత్ర పునరావృతమైంది. బెర్నీ మళ్ళీ నిలబడ్డాడు. ఈసారి బెర్నీ పేరూ, బెర్నీ శ్రామిక జన పక్షపాతమూ, జనానికి తెలిసి ఉండడం చేత రాష్ట్రం తరవాత రాష్ట్రం బెర్నీ గెలవడం మొదలుపెట్టాడు. దాంతో దడ పట్టుకున్న పార్టీ నాయకత్వం బైడెన్ తప్ప మిగతా అభ్యర్థుల్ని అందరినీ బరిలో నుంచి తొలగించి, ఒబామాకి నల్ల జాతీయులలో ఉన్న పలుకుబడిని ఉపయోగించి నల్ల జాతీయులు ఎక్కువగా ఉన్న దక్షిణ కరోలినా రాష్ట్రం బైడెన్ గెలుచుకొనేలా చేసి, బెర్నీ ఉప్పెనకి అడ్డుకట్ట వేశారు. బైడెన్ నామినేషన్ గెలిచేలా చేశారు. కానీ ఇన్ని నమ్మకద్రోహాల వల్ల శ్రామిక జనాలని శాశ్వతంగా దూరం చేసుకుంది డెమొక్రాటిక్ పార్టీ! కానీ ట్రంప్ దుష్పరిపాలనతో కూడా జనం విసిగిపోయి ఉండడం చేత చావు తప్పి కన్ను లొట్టబోయినట్టు, బొటాబొటీగా కేవలం 10-%-%20 వేల ఓట్ల తేడాలతో 4-%-%5 రాష్ట్రాలు గెలిచి మొత్తానికి అధ్యక్షుడు కావడానికి అవసరమైన ఎలెక్టోరల్ ఓట్లను బైడెన్ సంపాదించుకున్నాడు. కానీ శ్రామిక జనాల పరిస్థితి ఏమీ మెరుగుపడలేదు. కోవిడ్ వ్యాధి వ్యాప్తి తగ్గాక ఆర్థిక వ్యవస్థ కొంత కోలుకున్నప్పటికీ, నిరుద్యోగం అదుపులో ఉన్నప్పటికీ, ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిపోయింది. సామాన్య జనాల జీతాలు అంతగా పెరగక, ఎన్నో ఇక్కట్లు పడవలసి వచ్చింది. 2024లో డెమొక్రాటిక్ పార్టీ, ప్రైమరీని పేరుకి మాత్రమే నిర్వహించింది. ఎటువంటి డిబేట్లూ లేకుండా బైడెన్‌ని అభ్యర్థిగా ఎన్నుకుంది. ప్రైమరీ దశలో డిబేట్లు నిర్వహించి ఉంటే బైడెన్ మానసిక క్షీణత అప్పుడే బయటపడి ఉండేది. కొత్త అభిప్రాయాలతో జనానికి ఒక ఆశ కలిగించే అభ్యర్థి ఎవరైనా గెలిచి ఉండేవారు. ఆఖరికి ట్రంప్‌తో జూలైలో జరిగిన డిబేట్‌లో బైడెన్ మానసిక క్షీణత బయటపడింది. అప్పటికయినా 'ప్రజాస్వామికంగా' ఓపెన్ కన్వెన్షన్ నిర్వహిస్తే జనాన్ని ఉత్తేజపరచగలిగే అభ్యర్థిని ఎన్నుకుని ఉండొచ్చు. దానికి విరుద్ధంగా ప్రజల ఇష్టాయిష్టాలతో సంబంధం లేకుండా నాలుగేళ్ల పాటు ఉపాధ్యక్షురాలిగా ఉండి కూడా ఎటువంటి ప్రజాదరణా లేని, తనకంటూ ఒక గుర్తింపునీ తెచ్చుకోలేని కమలా హారిస్‌ని అభ్యర్థిగా నియమించారు. అప్పటికైనా కమల కొత్త వాగ్దానాలతో ముందుకి వచ్చి ఉండవచ్చు. సామాన్య జనం ఎదుర్కొంటున్న సమస్యల్ని ఎలా పరిష్కరించగలనో అన్నది వివరించి ఉండవచ్చు. కమల అవేవీ చేయకుండా కేవలం ట్రంప్ అవినీతి మీదా ట్రంప్ నేర చరిత్ర మీదా మాత్రమే దృష్టి సారించింది. "ట్రంప్ చెడ్డవాడు కాబట్టి నాకు ఓటు వేయండి" అన్న ఏకైక నినాదంతో గెలవాలని ప్రయత్నించింది. అసలు

# రాష్ట్ర ప్రభుత్వ 'వృద్ధిరేటు' మర్మమేమిటి?

రాష్ట్రంలో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి జపం చేస్తున్నది. పారిశ్రామిక విధాన ప్రకటన కూడా విడుదల చేసింది. 20 లక్షల ఉద్యోగ కల్పన లక్ష్యంగా పెట్టుకున్నారు. 2047 నాటికి వికసిత ఆంధ్రప్రదేశ్ సాధించాలని అందుకు త్వరలో స్వర్ణాంధ్ర విజన్ పత్రాన్ని కూడా విడుదల చేయడానికి కసరత్తు చేస్తున్నామన్నారు. వికసిత ఆంధ్రప్రదేశ్ సాధించటానికి ఏడాదికి కనీసం 15 శాతం వృద్ధి రేటు సాధించాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. అలా ఆర్థిక వృద్ధి సాధిస్తే 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ సుమారు 200 లక్షల కోట్ల (2.4 ట్రిలియన్ డాలర్లు) రూపాయల ఆర్థిక వ్యవస్థకు చేరుకుంటుందని, ప్రతి ఇంటిలో ఒక పారిశ్రామికవేత్త ఉంటారని చెప్తున్నారు.
కేంద్ర బిజెపి ప్రభుత్వ వికసిత భారత్ 2047లో భాగంగానే వికసిత ఆంధ్ర ప్రదేశ్ పత్రాన్ని టిడిపి కూటమి ప్రభుత్వం తయారు చేస్తున్నదనే వాస్తవాన్ని విస్మరించకూడదు. 15 శాతం వృద్ధి రేటు లక్ష్యానికి నరేంద్ర మోడీ ప్రభుత్వ ఆమోద ముద్ర కూడా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం వృద్ధి రేటును సర్వరోగ నివారిణిగా ప్రచారం చేస్తున్నది. పేదరికం, ఉపాధి కల్పన, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, ఆదాయ అసమానతలు వీటన్నింటికీ పరిష్కారంగా వృద్ధి రేటును ముందుకు తీసుకొస్తున్నది. వృద్ధి రేటు 15 శాతం చొప్పున పెరగాలంటే పెద్ద ఎత్తున రాష్ట్రం విదేశీ, స్వదేశీ పెట్టుబడులను ఆకర్షించాలని చెబుతున్నారు. ఆకర్షించాలంటే భారీగా పన్ను రాయితీలు, సబ్సిడీలు ఇవ్వాలని అలాగే అందుకు తగిన విధంగా నూతన విధానాలు తీసుకురావడంతో పాటు ఉన్న విధానాల్లో మార్పులు కూడా చేపట్టాలని అంటున్నారు.
బడా కార్పొరేట్ సంస్థల పెట్టుబడులతో పెరిగే వృద్ధి రేటు వల్ల రాష్ట్రంలో జిడిపి భారీగా పెరిగి రాష్ట్రంలో పేదరికం తగ్గి ఉద్యోగావకాశాలు పెద్ద ఎత్తున సృష్టి అవుతాయని ప్రభుత్వం చెప్పే మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదు. గత మూడు దశాబ్దాల నయా ఉదారవాద విధానాల అనుభవం దీనిని రుజువు చేస్తున్నది. వృద్ధి రేటు అంకెలపై విశ్వసనీయత ఎలా




ఉన్నా ఉదారవాద విధానాల అమలు అనంతరం దేశ వృద్ధి రేటు 7 నుండి 8 శాతానికి కొనసాగింది. ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా విభజన అనంతరం 2014-19 మధ్య తెలుగుదేశం పాలనలో సుమారు 10 శాతం, ఆ తరువాత వైసిపి పాలనలో కూడా కోవిడ్ కాలం మినహాయిస్తే వృద్ధి రేటు 13 శాతానికి చేరుకున్న సందర్భం వుంది. కానీ రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమీ లేదు. అలాగే దేశంలో నయా ఉదార విధానాలకు ముందు ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థ ఉన్న కాలంలో (అనగా 1991 పూర్వం) దేశ వృద్ధి రేటు 4.5 శాతం లోపే ఉండేది. కానీ ఉద్యోగ కల్పనలో 2 శాతం వుండేది. 1991 తరువాత వృద్ధి రేటు, జిడిపి పరిమాణం పెరుగుతున్నా ఉపాధి రేటు మాత్రం 1 శాతం కన్నా తక్కువకే పరిమితమవుతున్నది. దీంతో నిరుద్యోగ సైన్యంతో పాటు పేదరికం కూడా పెరుగుతున్నది. ఆహార ధాన్యాల వినియోగం తగ్గిపోతూ పౌష్టికాహార లోపంతో బాధపడే వారి సంఖ్య పెరుగుతున్నట్లు అనేక నివేదికలు తెలియజేస్తున్నాయి. కాబట్టి ప్రభుత్వం చేస్తున్న ప్రచారం బూటకమని తేలిపోతున్నది. వృద్ధి రేటు జపం అనేది నయా ఉదారవాద భావజాలం నుండి పుట్టింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వృద్ధి రేటు పేరుతో పెద్ద ఎత్తున భూములను కార్పొరేట్లకు ధారాదత్తం చేయటానికి సిద్ధమైంది. ల్యాండ్ బ్యాంకుల కోసం ప్రయత్నిస్తున్నది. రైతుల నుండి వ్యవసాయ భూములను బలవంతపు సేకరణకు సిద్ధమైంది. అసైన్డ్ భూములు కూడా పేదల నుండి బలవంతంగా గుంజుకుంటుంది. భూసేకరణకు ఆటంకంగా ఉన్న చట్టాలను ఇప్పటికే సరళతరం చేశారు. గతంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడు వ్యవసాయక చట్టాలు తీసుకురావడానికి చేసిన తీవ్ర ప్రయత్నం మనం చూశాం. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఈ వారసత్వాన్ని రాష్ట్రంలో అమలు చేసేందుకు వేగం పెంచుతోంది.
అటవీ ప్రాంతాన్ని కూడా విచ్చలవిడిగా కార్పొరేట్ల పరం చేసే చర్యలకు సన్నద్ధమవుతున్నారు. దీనివల్ల పర్యావరణానికి తీవ్రమైన నష్టం జరుగుతుంది. బిజెపి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి పర్యావరణ చట్టాలను కార్పొరేట్లకు అనుకూలంగా సరళతరం చేయటానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. గత రెండు దశాబ్దాల నుండి అటవీ ప్రాంతంలో ముఖ్యంగా ఐదవ షెడ్యూల్లో ఉండే అటవీ ప్రాంతంలో ఖనిజ సంపదను ప్రైవేట్ పెట్టుబడుదారులు కొల్లగొట్టటానికి ప్రయత్నాలు సాగిస్తున్నాయి. ఇప్పటి అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆ నాటి తెలుగుదేశం ప్రభుత్వం బాక్సైట్ తవ్వకాలకు ప్రయత్నించిన విషయం తెలిసిందే. గత వైసిపి ప్రభుత్వం కూడా హైడ్రో విద్యుత్, గ్రీన్ ఎనర్జీల పేరిట అదానీకి వేలాది ఎకరాల అటవీ భూములను కేటాయించింది. ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేయబోతున్నది.

# తలకిందులుగా తపస్సు చేసినా ఆపలేరు

ప్రజా స్వేచ్ఛ

**--లగచర్ల ఘటనపై భట్టి ఫైర్**

ఉద్యమ సమయంలో ప్రజలను రెచ్చగొట్టి ప్రాణాలు కోల్పోయేలా చేసిన బీఆర్ఎస్ ఇప్పుడు వారి స్వార్ధం కోసం అమాయక ప్రజలను రెచ్చగొడుతున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనను ఖండించారు. అధికారులపై దాడి చేయిస్తే వెనక్కి తగ్గుతాం అనుకుంటున్నారా?, కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు తలకిందులుగా తపస్సు చేసినా ఈ ప్రభుత్వాన్ని అస్థిరపరచలేరన్నారు. అభివృద్ధే మా లక్ష్యం అని చెప్పారు. దాడికి పాల్పడిన వారు ఎంతటి వారైనా వారిని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. పారిశ్రామిక అభివృద్ధి సాధిస్తేనే ప్రపంచంతో పోటీ పడగలమని పరిశ్రమలు రావాలంటే భూసేకరణ జరగాలన్నారు. భూమి కోల్పోతున్న రైతుల బాధ తమకు తెలుసని, ఆ రైతుల బాధను ఇందిరమ్మ ప్రభుత్వం అర్థం చేసుకుంటుందన్నారు. నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీతో పాటు పరిశ్రమలో ఉద్యోగాలు కలిపిస్తామని హామీ ఇచ్చారు. ఇల్లు కోల్పోతున్న వారికి మంచి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇస్తున్నామన్నారు.

**దాడిని కేసీఆర్ సమర్థిస్తున్నారా? :**

కావాలనే కుట్రపూరితంగా కలెక్టర్ పై బీఆర్ఎస్ శ్రేణులు దాడికి పాల్పడ్డాయని భట్టి విక్రమార్క ఫైర్ అయ్యారు. అమాయక గిరిజనులను రెచ్చగొట్టి దాడికి ఉసిగొల్పారని దుయ్యబట్టారు. ఇది బాధ్యత కలిగిన ప్రతిపక్షం చేయాల్సిన పని కాదని, తాము ప్రతిపక్షంలో ఉండగా ఇలా వ్యవహరించలేదన్నారు. రాష్ట్రంలో






తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

పరిశ్రమలు రావడం బీఆర్ఎస్ కు ఇష్టం లేదా అని నిలదీశారు. కలెక్టర్ పై దాడిని కేసీఆర్ సమర్థిస్తున్నారా? అని ప్రశ్నించారు. దాడులు సమస్యలకు పరిష్కారం కాదని ఏదైనా అభ్యంతరం ఉంటే అధికారులతో చర్చించి పరిష్కరించుకోవాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో భావవ్యక్తీకరణ స్వేచ్ఛం ఉందన్నారు. పరిశ్రమలను పెద్దఎత్తున తీసుకోచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. గ్రామాల్లో కూడా అభివృద్ధిని విస్తరిస్తామన్నారు. వెనుకబడిన కొడంగల్ ను అభివృద్ధి చేయాలని సీఎం నిర్ణయించారని అందులో భాగంగానే కొడంగల్ కు పరిశ్రమలు తీసుకువస్తున్నామన్నారు.

**కేటీఆర్.. చేద్దామనుకుంటున్నావ్?:**

కేటీఆర్ ఢిల్లీ పర్యటనపై భట్టి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్.. ఢిల్లీకి ఎందుకు వెళ్లావ్? ఎవరికోసం వెళ్లావ్? ఎవరిని కలిశావ్? ఏం చేద్దామనుకుంటున్నావ్ అని ప్రశ్నించారు. నీవు చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు, విచారణకు గవర్నర్ నుంచి అనుమతి తప్పించుకోవడానికే కేటీఆర్ ఢిల్లీకి వెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర రైతులను ఉద్దరిస్తాన్న మీరు అక్కడ ఎందుకు పోటీ చేయడం లేదని నిలదీశారు. నిన్నటి వరకు బీజేపీతో పోరాటం చేశానని చెప్పుకున్న మీరు ఇప్పుడు మహారాష్ట్రలో బీజేపీకి ఓటు వేయాలని దేనికోసం పిలుపు ఇస్తున్నారన్నారు. ఢిల్లీలో బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఒప్పందం కుదిరిందని ఆ ఒప్పందం కుదిరిన వెంటనే కేటీఆర్ బయటకు వచ్చి మహారాష్ట్రలో కాంగ్రెస్ కు ఓటు వేయొద్దంటూ చెబుతున్నారన్నారు. తమకు గవర్నర్ పట్ల నమ్మకం ఉందని ఫార్ములా ఈ రేస్ విచారణకు అనుమతి వస్తుందనే విశ్వాసం ఉందన్నారు. ఈ కేసులో చట్టప్రకారం ముందుకు

# కాంగ్రెస్ లో మహిళా ప్రెసిడెంట్ ఎవరు..?

**హైదరాబాద్:-** ప్రజా స్వేచ్ఛ

రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీ పెరిగింది. కొత్త అధ్యక్షురాలిని నియమించాలని ఇటీవల ఏఐసీసీ కసరసత్తు మొదలు పెట్టింది.దీంతో ఆ పోస్టు కోసం రాష్ట్రంలోని మహిళా నేతల్లో కొందరు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రధానంగా గద్వాల్ మాజీ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ సరితా తిరుపతయ్య, బడంగ్ పేట్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డిల మధ్య కాంపిటేషన్ నెలకొన్నది. అయితే బీసీ ఈక్వేషన్‌లో సరితా తిరుపతయ్య పేరు ఫైనల్ అయ్యే అవకాశం ఉన్నదని ఏఐసీసీకి చెందిన ఒక నేత తెలిపారు.సీఎం ఓసీ సామాజిక వర్గానికి చెందిన నేత ఉండటంతో పీసీసీ చీఫ్, మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్లు బీసీలే ఉండాలని ఏఐసీసీ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.దీంతోనే బీసీ సామాజిక వర్గానికి చెందిన సరితా తిరుపతయ్యేకే దాదాపు ఖరారు చేస్తారని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. పైగా పీసీసీ చీఫ్, ఎంపీ మల్లు రవితో పాటు మరి కొందరు నేతల సపోర్టు సరితకే ఉన్నట్లు ప్రచారం జరుగుతున్నది.

**సునీతారావ్‌కు కీలక పదవి!**

రాష్ట్ర మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సునీతారావ్‌కు పార్టీలో కీలక పదవి ఇవ్వాలని ఏఐసీసీ ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఆమెకు పదవి కేటాయించిన తర్వాతే స్టేట్‌కు కొత్త మహిళా ప్రెసిడెంట్ ను ప్రకటించాలని ఏఐసీసీ భావిస్తున్నది. ఇక గడిచిన పదేళ్లుగా తెలంగాణలో ఆమె చేసిన ఫైట్, ఆమెపై నమోదైన కేసులు వంటి వివరాలన్నీ ఏఐసీసీ సేకరించింది. కాంగ్రెస్ పార్టీని పవర్‌లోకి





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

తీసుకురావడంలో ఆమె పాత్ర ఉన్నట్లు ఏఐసీసీ బలంగా నమ్ముతున్నది. అంతేగాక దేశ వ్యాప్తంగా మహిళా కాంగ్రెస్ కు లక్ష సభ్యత్వాలు నమోదు కాగా, సునీతరావు ఆధ్వర్యంలో ఒక్క తెలంగాణలోనే 50 వేల మెంబర్ షిప్ లు చేశారు. వీటన్నింటిపై ఏఐసీసీ సాఫ్ట్ కార్నర్ లో పరిశీలిస్తున్నది. ఇక ఏఐఐసీసీ మహిళా అధ్యక్షురాలు అల్కా లాంబ.. సునీతరావుకు సన్నిహితురాలు. ఇప్పటికే సునీతారావుకు పదవి ఇవ్వాల్సిందేనని ఆమె హైకమాండ్ ముందు రిక్వెస్ట్ పెట్టినట్లు తెలిసింది. ఇక తాజాగా అల్కా లాంబ ఇన్ చార్జిగా ఉన్న మహారాష్ట్రలోని నియోజకవర్గాల్లో సునీతరావు ఎన్నికల ప్రచారంలో కంటిన్యూగా పాల్గొంటున్నారు.

**-ఢిల్లీకి లిస్టు.. పేరు ఫైనల్?**

రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వింగ్ కు నూతన ప్రెసిడెంట్ ను నియమించే పనిలో ఏఐసీసీ నిమగ్నమైంది. ఇటీవల రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కోసం క్రియాశీలకంగా పనిచేసిన మహిళల పేర్లను టీపీసీసీ హైకమాండ్ కు పంపినట్లు తెలిసింది. ఆ పేర్లపై ఏఐసీసీ పలుమార్లు ఇంటర్నల్ గా ఫీడ్ బ్యాక్ తీసుకున్నట్లు సమాచారం. వీరిలో ఇద్దరి పేర్లను ఎంపిక చేసినట్లు తెలిసింది. వాటిలో తాజాగా ఒక పేరును ఫైనల్ చేసినట్లు ఏఐసీసీ నుంచి లీకులు అందాయి. మహారాష్ట్ర ఎన్నికల తర్వాత ప్రకటన ఉంటుందనే గాంధీభవన్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. కాగా, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో మరికొంత మంది మహిళా నేతలు తమకు తెలిసిన నాయకుల ద్వారా మహిళా ప్రెసిడెంట్ పోస్టు కోసం పైరవీలు చేస్తున్నట్లు తెలిసింది.

# శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే సహించేది లేదు

**-ఎమ్మెల్యే శంకర్**

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ ప్రజా స్వేచ్ఛ**

షాద్ నగర్ సదర్ వేడుకల్లో అల్లరి మూకలు కొన్ని ఘర్షణలకు పాల్పడి యాదవ సోదరుల మధ్య చిచ్చు పెట్టడానికి రాజకీయంగా ప్రయత్నించాయని, శాంతి భద్రతల విచ్ఛిన్నానికి కారణమైన వారిని ఉపేక్షించవద్దని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హెచ్చరించారు. యాదవుల సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించిన సదర్ వేడుకల్లో కొన్ని అల్లరి మూకలు ప్రవేశించి విచ్చలవిడిగా ఘర్షణకు తావిచ్చే విధంగా అల్లర్లకు కుట్ర చేశారన్న విషయాన్ని బుధవారం ప్రత్యేక సమావేశం సందర్భంగా ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యాదవ సంఘం సీనియర్ నేతలు, స్థానిక పోలీసులతో సమావేశమయ్యారు.



సంస్కృతి, సంప్రదాయాల పండగల విషయంలో శాంతిభద్రతలకు విభాగం కల్పించేలా ఎవరు ప్రవర్తించినా ఉపేక్షించే పరిస్థితి ఉండకూడదని ఎమ్మెల్యే పోలీసు శాఖను ఆదేశించారు. సదర్ వేడుకల సందర్భంగా ప్రముఖుల ప్రసంగాల అనంతరం జరిగిన ఘర్షణకు సంబంధించిన అంశాల గురించి యాదవ సంఘం నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత స్థానిక కాంగ్రెస్ నేత డంగు శ్రీనివాస్ యాదవ్ కు గాయమైన విషయంపై ఆరా తీశారు. శాంతిభద్రతల వ్యవహారంలో ఎవరు కల్పించుకున్నా సహించకూడదని హెచ్చరించారు. ఏ పండగ అయినా ఏ సంస్కృతి సంప్రదాయాలను ఐక్యమత్యం కోసం జరుపుకుంటారని, అలాంటి ప్రత్యేక వేడుకల్లో స్వలాభం, స్వార్థం, స్వప్రయోజనాలు, రాజకీయాల కోసం వాడుకుంటామంటే చట్టం చూస్తూ ఊరుకోకూడదని పేర్కొన్నారు. జరిగిన సంఘటన దురదృష్టకరమని భవిష్యత్తులో ఇలాంటి వివాదాలకు ఘర్షణలకు తావు లేకుండా ఏకతాటిపైకి రావాలని కోరారు. ఈ సంఘటనపై యాదవ సంఘం నేతలే నిర్ణయం తీసుకుని భవిష్యత్తును తమకు అనుకూలంగా మలుచుకోవాలని ఎమ్మెల్యే బోధించారు. పరిస్థితి చేయి జారకుండా ఇరు వర్గాలను చదరగొట్టినట్లు పోలీసులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు.

## డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాజ్పూర్ లో ఉచిత కంటి వైద్య శిబిరం

**- పెద్ద ఎత్తున పాల్గొన్న గ్రామ ప్రజలు**
**-ఉచితంగా కంటి అద్దాలు పంపిణి చేశారు**




ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో సామాజికవేత్త గ్రామ అభివృద్ధి ప్రధాత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ తన సొంత ఖర్చులతో డాక్టర్ సుమంత్ కంటి దవాఖానా భువనగిరి సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం మరియు ఉచిత అద్దాల పంపిణి కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అవసరమైన వారందరికీ ఉచితంగా కంటి అద్దాలను డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు.అనంతరం డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో కంటి సమస్యలు విముక్తి కొరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న గ్రామ ప్రజలందరికీ ధన్యవాదములు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జనగాం పాండు మరియు ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్ గౌడ్ గ్రామ మాజీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి గంట సంజీవరెడ్డి పరామర్శ



కేసముద్రం,నవంబర్ 13, ప్రజా స్వేచ్ఛ

కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన కొండ్రెడ్డి వీరారెడ్డి ప్రమాదవశాతు గాయపడగా కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పరామర్శించారు. ఆలాగే ఆరోగ్య పరిస్థితిలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,ఇనుగుర్తి మండల పార్టీ అధ్యక్షుడు కూరెల్లి సతీష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిహెచ్ వసంత రావు,విలేజ్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పొలేపల్లి వెంకట్ రెడ్డి,చెడుపేల్లి ఎలేందర్ తదితరులు ఉన్నారు.

## ట్రస్మా ఆధ్వర్యంలో బండిరాజుల శంకర్ కు ఘన సన్మానం




ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ : తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ హైదరాబాద్ ఇటీవల మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు 2024 ను, యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన కవి,రచయిత విద్యావేత్త శ్రీ రామకృష్ణ విద్యాలయ కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ బండి రాజుల శంకర్ అందుకోవడం సంతోషకరమణి అన్నారు. బుధవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా ట్రస్మా జిల్లా అధ్యక్షులు పగిడాల జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు జలంధర్ రెడ్డి మాట్లాడుతూ కవి రచయిత విద్యావేత్త బండి రాజుల శంకర్ కు అవార్డు రావడం చాలా సంతోషకరమని అన్నారు. ఇలాంటి మరెన్నో అవార్డులు అందుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా ప్రధాన కార్యదర్శి దుర్గ ప్రసాద్, రంగారావు, ప్రభాకర్ రెడ్డి, రామ్ రెడ్డి, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన ఎంపిడిఓ



ప్రజా స్వేచ్ఛ ఆలేరు ఆర్సీ యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రహీంఖాన్ పేట, టీ రేపాక గ్రామాల్లో బుధవారం రోజు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన ఎంపిడిఓ రాములు నాయక్, ఇంచార్జీ ఎంపీఓ ఎల్మినేటి లోకేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లకూ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు సీజేఐగా 11న సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం..!!



ప్రజా స్వేచ్ఛ

సుప్రీంకోర్టు 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా సోమవారం ప్రమాణం చేస్తారు. జస్టిస్ సంజీవ్ ఖన్నాతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం ఉదయం 10 గంటలకు ప్రమాణ స్వీకారం చేయిస్తారు. ప్రస్తుత చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీ కాలం ఆదివారంతో ముగుస్తున్నది. ఆయన స్థానంలో సుప్రీంకోర్టు సీజేఐగా ఎంపికైన జస్టిస్ సంజీవ్ ఖన్నా 2019 జనవరి నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలు అందిస్తున్నారు. 2025 మే రెండో వారం వరకూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సంజీవ్ ఖన్నా వ్యవహరిస్తారు. ఖన్నా కుటుంబ సభ్యుల నుంచి హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన సంజీవ్ ఖన్నా మూడో వ్యక్తి. అంతకు ముందు ఢిల్లీ హైకోర్టు జడ్జిగా పని చేసిన దేవీరాజ్ ఖన్నా కొడుకే సంజీవ్ ఖన్నా. సుప్రీంకోర్టు జస్టిస్ హెచ్ఆర్ ఖన్నాకు సమీప బంధువు. జస్టిస్ సంజీవ్ ఖన్నా పలు చారిత్రక తీర్పులు ఇచ్చిన వారిలో ఒకరు. ఈవీఎంల పవిత్రతతోపాటు ఎన్నికల బాండ్ల రద్దు, 370 ఆర్టికల్ రద్దు, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ వంటి కేసుల్లో తీర్పులు ఇచ్చారు. 1960 మే 14న జన్మించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా.. ఢిల్లీ యూనివర్సిటీలో న్యాయవిద్యను అభ్యసించారు. నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ (ఎన్ఏఎల్ఎస్ఏ) ఎగ్జిక్యూటివ్ చైర్మన్ గా పని చేశారు. 1983లలో న్యాయవాదిగా ఢిల్లీ బార్ కౌన్సిల్ లో పేరు రిజిస్టర్ చేసుకున్నారు. తొలుత తీస్ హజారీ కాంప్లెక్సులోని జిల్లా కోర్టుల్లో న్యాయవాదిగా ప్రాక్టీసు చేశారు. సుదీర్ఘకాలం ఆదాయం పన్ను విభాగం సీనియర్ స్టాండింగ్ కౌన్సిల్ గా కొనసాగిన సంజీవ్ ఖన్నా.. 2004లో ఢిల్లీ నేషనల్ క్యాపిటల్ టెర్రిటరీ స్టాండింగ్ కౌన్సిల్ (సివిల్)గా నియమితులయ్యారు. 2005లో ఢిల్లీ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులైన సంజీవ్ ఖన్నా.. తదుపరి ఏడాది శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ప్రమోషన్ పొందారు. ఇక సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌గా వైదొలుగుతున్న డీవై చంద్రచూడ్ శుక్రవారం నలుగురు న్యాయమూర్తుల బెంచ్ కు సారథ్యం వహించారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఎనిమిదేండ్ల చరిత్రలో రికార్డు స్థాయిలో 38 రాజ్యాంగ ధర్మాసనాలు ఏర్పాటు చేశారు. గత రెండేండ్లుగా 21,358 కేసుల్లో బెయిల్ తోపాటు 1.07 లక్షల కేసులను పరిష్కరించారు. చివరి పనిదినం శుక్రవారం తన కెరీర్ లో చేపట్టిన విషయాలను వెల్లడించారు. జస్టిస్ చంద్రచూడ్ సేవలను సీజేఐగా ఎంపికైన జస్టిస్ రాజీవ్ కన్నా, అటార్నీ జర్నల్, సొలిసిటర్ జర్నల్, సుప్రీంకోర్ట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కపిల్ సిబాల్ ప్రశంసించారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

గతంలో గ్రామ స్థాయిలో రెవెన్యూ అధికారులు ఉన్నప్పుడు ఇలాంటి దాడులు జరగడం చాలా అరుదు. వారు గ్రామాల్లోని పరిస్థితులను గమనించి, ప్రభుత్వానికి సరైన నివేదికలు పంపేవారు. ఆ నివేదికల ఆధారంగా ప్రభుత్వమే ముందు జాగ్రత్త చర్యలు తీసుకునే వీలుండేది. కానీ గ్రామ స్థాయి రెవెన్యూ అధికారుల గైర్హాజరీ కారణంగా గ్రామాలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధి లేకుండా పోవడం వల్ల ఇలాంటి దాడులు జరుగుతున్నాయి.

### గ్రామ రెవెన్యూ అధికారుల వ్యవస్థ రద్దు చేసిన ప్రభావం

ప్రస్తుతం, గ్రామ రెవెన్యూ అధికారుల వ్యవస్థను రద్దు చేయడం వల్ల, గ్రామస్థాయి సమాచారం ప్రభుత్వానికి చేరడంలో ఆటంకాలు ఏర్పడ్డాయి. ప్రభుత్వానికి మరియు గ్రామస్థాయి ప్రజలకు మధ్య ఉన్న సంబంధం దెబ్బతింది. గ్రామస్థాయిలో రెవెన్యూ అధికారుల గైర్హాజరీ కారణంగా గ్రామ సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నతాధికారులపై దాడులకు కూడా దారితీస్తున్నాయి.

### ఫార్మాసిటీ భూ సేకరణలో రాజకీయ కుట్రలు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫార్మాసిటీ ప్రాజెక్ట్ ద్వారా పరిశ్రమలు మరియు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఆశతో, భూ సేకరణలో ప్రజాభిప్రాయ సేకరణ కోసం గ్రామాలకు వెళ్లిన అధికారులపై పక్కా కుట్రతో ఈ దాడి చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను రెచ్చగొట్టి రెవెన్యూ అధికారులపై దాడులకు ప్రేరేపించడం అసహ్యకరమైన చర్య. ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత ప్రతి పౌరుడిపైన ఉంది ప్రజల సంక్షేమాన్ని గౌరవిస్తూ, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఎవరైనా అభిప్రాయాలకు విరుద్ధంగా ఉంటే, దానిని సరైన వేదికలో చట్టబద్ధంగా వ్యక్తపరచాలి. రెవెన్యూ అధికారులపై కక్షతో దాడి చేయడం వల్ల ప్రజాస్వామ్య స్ఫూర్తి దెబ్బతింటుంది. కఠినమైన చట్టం ద్వారా భవిష్యత్తులో ఇలాంటి చర్యలను నిరోధించాలి ఈ కుట్రలను ఛేదించి, దాడికి పాల్పడినవారిపై చట్టబద్ధంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని, రాబోయే కాలంలో ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా, ప్రభుత్వం కఠినమైన చట్టాలను తీసుకురావాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీడర్ సెల్ డిమాండ్ చేస్తున్నది..

### -రాష్ట్ర అభివృద్ధి జీర్ణించుకోలేని కుట్రలు

ప్రస్తుతం టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోవడంతో, బీజేపీతో చేతులు కలిపి అభివృద్ధి కార్యక్రమాలపై కుట్రలు పన్ని ప్రజాస్వామ్యాన్ని భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తోంది. టిఆర్ఎస్ మరియు బీజేపీ పార్టీల అవినీతిని త్వరలో ప్రజా వేదికపై తీసుకువస్తామని, వారి అక్రమాలను వెలుగులోకి తీసుకుని రాష్ట్ర ప్రజలకు వీరి అసలు స్వరూపాన్ని వెల్లడిస్తామని తెలుపుతున్నాం. టిఆర్ఎస్ ముఖ్య నాయకులు తక్కువలో తక్కువ త్వరలో జైలుపాలు కావడం ఖాయం.

### రెవెన్యూ ఉద్యోగులపై దాడిని ఖండిస్తూ చట్టబద్ధ చర్యలకు పిలుపు

వికారాబాద్ జిల్లాలో కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, ప్రాజెక్ట్ డైరెక్టర్, మరియు తహసీల్దార్ పైన జరిగిన అమానుష దాడిని కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఈ దాడి కేవలం ప్రభుత్వ అధికారులపై మాత్రమే కాకుండా ప్రజాస్వామ్యంపై సవాల్ విసిరిన చర్యగా మేము పరిగణిస్తున్నాము. ప్రజాస్వామ్యంలో ప్రశాంతంగా ప్రజాభిప్రాయాన్ని వ్యక్తపరచడానికి ప్రతి ఒక్కరికి హక్కు ఉంది. కానీ, కక్షపూరిత దాడులు చేయడం, చట్టాన్ని తుంగలో తొక్కడం అస్సలు ఆమోదించదగినది కాదు.

### గ్రామ రెవెన్యూ అధికారులు లేకపోవడం వల్ల దాడులు పెరుగుతున్నాయి

## పట్నం నరేందర్ రెడ్డి రిమాండ్ రిపోర్ట్ లో సంచలన అంశాలు...



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా స్వేచ్ఛ

-దాడికి పాల్పడిన కొందరిని అదుపులోకి తీసుకుని విచరించాం..

-నిందితుడు విశాల్ తో పాటు గ్రామంలో కొంతమంది సాక్షుల విచారణలో ప్రధాన కుట్రదారుడిగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిగా తేలింది

-కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిది కీలక పాత్రగా తేలింది.

-నిందితుడు బోగమోని సురేష్‌ను బాధిత గ్రామాలకు తరలించి బ్రెయిన్‌వాష్ చేయించాడు

-నిందితులకు ఆర్థిక మరియు నైతిక సహాయంతో సహా అన్ని సౌకర్యాలను అందించాడు

-ప్రభుత్వానికి అడ్డంకులు సృష్టించడానికి నిందితుల దృష్టిని మళ్లించాడు...

-భూసేకరణ సమయంలో సర్వే లేదా పబ్లిక్ హియరింగ్ నిర్వహించే సమయంలో అధికారులపై దాడులు చేయాలని.. లేకపోతే మీ.భూములు మీకు దక్కవని రెచ్చగొట్టాడు

-అన్ని రకాల మద్దతు ఉంటుందని... తమ పార్టీ ప్రముఖ నేత మిమ్మల్ని ఆదుకుంటారని రైతులకు, నిందితుడు సురేష్ కు హామీ ఇచ్చాడు నరేందర్ రెడ్డి

-పట్నం నరేందర్ రెడ్డి నేరపూరిత కుట్రను రూపొందించాడు

-ముందస్తు ప్రణాళిక ప్రకారమే అధికారులపై దాడికి తెగబడ్డారు...

-నిందితుడు పట్నం నరేందర్ రెడ్డిని ఉదయం 07:02 గంటలకు హైదరాబాద్ ఫిల్మ్ నగర్‌లోని అతని ఇంట్లో అదుపులోకి తీసుకున్నాం

-విచారణలో నేరపూరిత కుట్రతో దాడికి పాల్పడ్డానని ఒప్పుకున్నాడు నరేందర్ రెడ్డి

-అలాగే తమ పార్టీ ప్రముఖ నాయకుడు కేటీఆర్ ఆదేశాల మేరకు ఈ కుట్రలకు పాల్పడినట్లు నరేందర్ రెడ్డి చెప్పాడు...

-రాజకీయ మైలేజీని పొంది తెలంగాణ ప్రభుత్వం పరువు తీయడానికి ప్రయత్నించినట్లు ఒప్పుకున్నాడు

-నిందితుడు సురేష్‌ను ఫోన్‌లో తరచుగా సంప్రదించి వారి చర్యలను అంచనా వేసినట్లు కూడా ఒప్పుకున్నాడు.

-నిందితుడు బి. సురేష్ CDR డేటా లో కూడా ఆధారాలు లభించాయి

## ప్రతి ఒక్కరు ఓట్లపై అవగాహన కలిగి ఉండాలి...

### ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్...




నల్లబెల్లి,నవంబర్ 13(జర్నలిస్ట్ డైరీ)

ప్రతి ఒక్కరు ఓట్లపై అవగాహన కలిగి ఉండాలని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అన్నారు.బుధవారం నల్లబెల్లి మండలం మూడు చెక్కలపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహణ తీరుపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఓటర్లుగా,మరికొందరు పోలీస్ గార్డులుగా,పిఓ,ఏఓపి,ఓపిఓ లుగా విద్యార్థులందరూ తమ తమ బాధ్యతలు నిర్వహించడం జరిగింది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటర్ అవేర్నెస్ ప్రోగ్రాం లో భాగంగా వరంగల్ డిటిడిఓ ఆదేశాల మేరకు మాక్ పార్లమెంట్ పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.విద్యార్థి దశ నుంచే ఎన్నికల నిర్వహణపై పోలింగ్ పై అవగాహన కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శాంత కుమారి,జుమ్మేలాల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

### -బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట ఆర్సీ,నవంబర్ 13(జర్నలిస్ట్ డైరీ)

హన్మకొండలో జరిగిన నర్సంపేట వాస్తవ్యులు,ప్రముఖ వ్యాపార వేత్త దొడ్డ రవీందర్-రాధిక దంపతుల కూతురు సాయిసుప్రీత-కర్షక్ వివాహా వేడుకలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు సైప సురేష్, దొడ్డ వేణు,దొడ్డ మనోహర్,పబ్బ శివ, వజీనపల్లి విజయ్, జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ,యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు పల్లకొండ శ్రీను,కొంకిస విఘ్నేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాగ్యా తాండ, ఖాజిగూడ తండాలో విగ్రహ ప్రతిష్టాపన

**-రాగ్యా తండాలో లలితాంబికా దేవి విగ్రహ ప్రతిష్టాపనకై 25 వేల విరాళల అందజేత**

**-వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గూడూరు శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ**

రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 13 (జర్నలిస్ట్ డైరీ)

భక్తి భావాన్ని అలవర్చుకొని దైవభక్తిని పెంపొందించుకోవాలని మాజీ జెడ్పీటీసీ ఎమ్మె శ్రీలత సత్యనారాయణ అన్నారు. మండలంలోని మల్లాపూర్ తాండ పరిధిలో గల రాగ్య తండా, కొడిచర్ల తాండ పరిధిలో గల ఖాజీగూడా తండాలలో జరిగిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.



హోమంలో పాల్గొని పండితుల ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. రాగ్యా తండా లలితాంబికా దేవి విగ్రహ ప్రతిష్టాపనకై కమిటీ సభ్యులకు ఆమె రూ.25 వేల నగదు అందజేశారు. అనంతరం వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఆమె గూడూర్ శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు మాజీ సర్పంచ్ సత్తయ్య, మల్లాపూర్ తాండ మాజీ సర్పంచ్ రవి నాయక్, చేగుర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ మున్నూరు పద్మారావు, టిఆర్ఎస్ నాయకుడు లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

## బిజినెస్

# నగర ప్రజలకు అనువైన ఈవీ స్కూటర్ ఇదే..



దాదాపు అన్ని ద్విచక్ర వాహనాల కంపెనీలూ ఈ విభాగంలోకి ఎంట్రీ ఇచ్చాయి. ఈ నేపథ్యంలో జెలియో ఈబైక్స్ కంపెనీ తన ఎక్స్ మెన్ 2.0 ఎలక్ట్రిక్ స్కూటర్ ను మార్కెట్ లోకి విడుదల చేసింది. జెలియో ఈబైక్స్ తన ఎక్స్ మెన్ సిరిస్ లోని అప్ గ్రేటెడ్ వెర్షన్ ఎక్స్ మెన్ 2.0 ఎలక్ట్రిక్ స్కూటర్ ను నవంబర్ 12వ తేదీన విడుదల చేసింది. ముఖ్యంగా నగర ప్రజల అవసరాలకు అనుగుణంగా దీన్ని రూపొందించింది. ఈ కొత్త స్కూటర్ స్పెషల్ లుక్ తో ఆకట్టుకుంటోంది. రెండు రకాల బ్యాటరీ ఎంపికలు, నాలుగు వేరియంట్లలో అందుబాటులోకి వచ్చింది. లెడ్ యాసిడ్ వేరియంట్ 60వీ 32 ఏహెచ్ రూ.71,500కు, 7వీ 32ఏహెచ్ రూ.74 వేలు పలుకుతోంది. అలాగే లిథియం – అయాన్ వేరియంట్ లో 60వీ 30 ఏహెచ్ ధరను రూ.87,500, 74వీ32ఏహెచ్ ధరను రూ.91,500గా నిర్ణయించారుఎక్స్ మెన్ 2.0 ఎలక్ట్రిక్ స్కూటర్ గరిష్ట వేగం గంటకు 25 కిలోమీటర్లు మాత్రమే. ఒక్కసారి చార్జింగ్ చేస్తే దాదాపు వంది కిలోమీటర్లు పరుగులు పెడుతుంది. 60/72వీ బీఎల్డీసీ మోటార్లను దీనిలో అమర్చారు. ఒక్కసారి చార్జింగ్ చేయడానికి 1.5 యూనిట్ల విద్యుత్ ఖర్చవుతుంది. ఈ స్కూటర్ బరువు 90 కిలోలు, అలాగే 180 కేజీల వరకూ బరువును మోస్తుంది. లెడ్ యాసిడ్ బ్యాటరీని చార్జింగ్ చేయడానికి 8 నుంచి 10 గంటలు, లిథియం – అయాన్ వేరియంట్ చార్జింగ్ కు 4 నుంచి 5 గంటల సమయం పడుతుంది. బ్యాటరీకి ఏడాది లేదా పది వేల కిలోమీటర్ల వరకూ వారంటీని ఇస్తున్నారు. అలాగే గ్రీన్, వైట్, సిల్వర్, రెడ్ కలర్లలో ఈ స్కూటర్ విడులైంది.

ఎక్స్ మెన్ 2.0 లో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఫ్రంట్ మరియు రియర్ డిస్క్ బ్రేకులు, ముందు అల్లాయ్ వీల్స్, వెనుక హబ్ మోటారు ఏర్పాటు చేశారు. స్కూటర్ ముందు భాగంలో టెలిస్కోపిక్, వెనుక స్ప్రింగ్– లోడెడ్ షాక్ అబ్జర్వర్లు అమర్చారు. ఇక యాంటి థెఫ్ట్ అలారం, సెంట్రల్ లాకింగ్, రివర్స్ గేర్, పార్కింగ్ స్విచ్, యూఎస్ బీ చార్జర్, డిజిటల్ డిస్ ప్లే తదితర అదనపు ఫీచర్లు ఉన్నాయి.

ఎక్స్ మెన్ 2.0 స్కూటర్ గరిష్ట వేగంతో తక్కువగా ఉన్నప్పటికీ సమర్ధవంతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా పట్టణాల్లోని ట్రాఫిక్ లో సులభంగా ప్రయాణం చేయవచ్చు. ధర తక్కువగా ఉండడంతో పాటు అనేక ఫీచర్లు ఆకట్టుకుంటున్నాయి. తక్కువ స్పీడ్ గల ఎలక్ట్రిక్ స్కూటర్ విభాగంలో మంచి గుర్తింపు లభిస్తుందని భావిస్తున్నారు.

## తగ్గిన బంగారం ధరలు..

### వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..



బంగారం వెండి కొనుగోలు చేయాలనుకుంటున్నారా? అయితే మీకు గుడ్ న్యూస్.. ఇటీవల రికార్డు గరిష్టాలకు చేరుకున్న బంగారం ప్రస్తుతం స్థిరీకరణకు గురవుతోంది. దీపావళికి ముందు బంగారం, వెండి రేట్లు భారీగా పెరిగి ఆల్‌టైమ్ గరిష్టానికి చేరుకున్నాయి. ప్రస్తుతం క్రమంగా తగ్గుతున్నాయి. ఈ నేపథ్యంలో నేడు (నవంబర్ 13న) ఉదయం 7.00 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 77, 280కి చేరింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 77, 430కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 70, 990కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 77, 280కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 70, 840కి చేరింది. వెండి ధరలు కేజీకి వంద రూపాయలు తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం

–ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 77, 430కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 70, 990కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 77, 280కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 70, 840కి చేరింది. వెండి ధరలు కేజీకి వంద రూపాయలు తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం

# 2025-డస్టర్‌తో భారత్ మార్కెట్లోకి త్వరలో రెనాల్ట్ ఎంట్రీ..!




ప్రముఖ కార్ల తయారీ సంస్థ రెనాల్ట్ తన కంపాక్ట్ ఎస్‌యూవీ డస్టర్ మోడల్ కారును వచ్చే ఏడాది భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. ప్రస్తుతం ఇండియన్ రోడ్లపై ప్రయోగాత్మకంగా పరీక్షిస్తున్నారు. రెనాల్ట్ గ్లోబల్ మోడల్ కార్లు సాండెరో , లోగాన్ మోడల్ కార్ల మాదిరిగా 2024 డస్టర్ కంపెనీ సీఎంఎఫ్–బీ ప్లాట్‌ఫామ్‌పై రూపుదిద్దుకున్నది. భారత్ మోడల్ రెనాల్ట్ డస్టర్ పూర్తిగా లోకల్ పరిస్థితులతోపాటు ఇతర కార్లతో పోటీ పడుతుంది. కొత్త డస్టర్ కారులో ప్యాసింజర్లకూ, లగేజీ రూమ్‌కూ మరింత స్పేస్ కల్పిస్తుంది. పాత మోడల్ కారు కంటే కొత్త డస్టర్ కారు పొడవుగా ఉంటుంది. 4340 మిమీ పొడవు, వీల్ బేస్ 2657 ఎంఎం కలిగి ఉంటుంది. న్యూ రెనాల్ట్ డస్టర్ ఐదు డ్రైవింగ్ మోడ్స్ (ఆటో, స్నో, మడ్/ శాండ్, ఆఫ్ రోడ్, ఎకో)తోపాటు 4ఐ4 టెరైన్ కంట్రోల్ కలిగి ఉంటుందని భావిస్తున్నారు. గ్లోబల్ మోడల్ డస్టర్ వై–షేప్డ్ ఎల్ఈడీ డీఆర్ఎల్స్, రీ డిజైన్డ్ బంపర్ విత్ వెర్టికల్ ఎయిర్ వెంట్స్, ఇంటిగ్రేటెడ్ రౌండ్ ఫాగ్ లాంప్స్, రేర్ లో వై–షేప్డ్ టెయిల్ లైట్స్, రివైజ్డ్ బంపర్ ఉంటాయి. గ్లోబల్ మార్కెట్లో 2024 డస్టర్ మూడు ఇంజిన్ ఆప్షన్లలో అందుబాటులో ఉంది. 1.6 లీటర్ల పెట్రోల్ ఇంజిన్ విత్ టూ ఎలక్ట్రిక్ మోటార్స్ అండ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్ కలిగి ఉంటుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 140 బీహెచ్పీ విద్యుత్, 148 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. లీటర్ పెట్రోల్ మీద 24.5 కి.మీ మైలేజీ ఇస్తుంది. 1.2 కిలోవాట్ల బ్యాటరీ యూనిట్ ఉంటుంది. బ్రేక్ రీజనరేషన్‌తో బ్యాటరీ రీచార్జ్ అవుతుంది. ఎలక్ట్రిక్ పవర్‌తో ఇంజిన్ స్టార్టవుతుంది. మిల్లర్ సైకిల్‌పై 1.2 లీటర్ల – 3 సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ విత్ 48వాట్ల ఎలక్ట్రిక్ మోటార్ తో వస్తుంది. 6–స్పీడ్ గేర్ బాక్స్ తో నడుస్తుందీ ఇంజిన్. భారత్ లోనూ ఇదే ఇంజిన్ తో వస్తుందని భావిస్తున్నారు. ఇక గ్లోబల్ మార్కెట్లో ఎల్పీజీ – పెట్రోల్ వర్షన్ ఇంజిన్ కూడా ఉంటుంది. పెట్రోల్, ఎల్పీజీ గ్యాస్ ట్యాంకుల్లో 50 లీటర్ల కెపాసిటీ ఉంటుంది. అయితే, భారత్ మార్కెట్లో ఈ ఇంజిన్ తో రెనాల్ట్ డస్టర్ – 2025 మోడల్ కారు వచ్చే అవకాశాలు కనిపించడం లేదు.

# మొండికేస్తే పాకిస్థాన్ బోర్డుకే నష్టం..

## 548 కోట్లు హుష్‌కాకి..!




వచ్చే ఏడాది జరగాల్సిన చాంపియన్స్ ట్రోఫీపై గందరగోళం నెలకొంది. పాకిస్థాన్‌కు భారత జట్టు వెళ్లే పరిస్థితులు కనిపించకపోవడం.. హైబ్రిడ్ మోడల్‌కు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (%ూజదీ%) ససేమిరా అంటుండమే అందుకు కారణం. దాంతో, అంతర్జాతీయ క్రికెట్ మండలి నవంబర్ 11న జరగాల్సిన చాంపియన్స్ ట్రోఫీ ఈవెంట్‌ను రద్దు చేసింది. ఆ మరునాడే బీసీసీఐ అభ్యంతరాలు ఏంటో మాకు చెప్పండి అంటూ ఐసీసీని పీసీబీ కోరింది.ఒకవేళ హైబ్రిడ్ మోడల్‌కు పీసీబీ అంగీకరించకుంటే దక్షిణాఫ్రికాలో టోర్నీని జరిపేందుకు ఐసీసీ ఆలోచలన చేస్తోంది. ఈ నేపథ్యంలో ఎటు చూసినా పాక్ బోర్డుకు పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్టే. చాంపియన్స్ ట్రోఫీ 2025 ఆతిథ్యం హక్కులు దక్కించుకున్న పాకిస్థాన్ ఆ దిశగా ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ఈ టోర్నీని సజావుగా నిర్వహించడం కోసం ఐసీసీ ఆ దేశ బోర్డుకు రూ.548 కోట్లు కేటాయించిందిదాంతో, సొంతగడ్డపై చాంపియన్స్ ట్రోఫీని విజయవంతంగా పూర్తి చేసి భారీగా డబ్బులు సమకూర్చుకోవాలి అనుకున్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అనుకుంది. కానీ, బీసీసీఐ ఇచ్చిన షాక్‌తో అంతా రివర్స్ అయింది. హైబ్రిడ్ మోడల్‌కు ఓకే చెబితేనే పాక్‌లో చాంపియన్స్ ట్రోఫీ జరిగే వీలుంది. దీంతో.. ఇప్పుడు ఆడకత్తెరలో పోక చెక్కలా తయారైంది మొహ్సిన్ నఖ్వీ బృందం పరిస్థితి.

–కాదని పీసీబీ మొండికేస్తే

ఇప్పుడు పీసీబీ ముందున్న దారి ఒక్కటే. అంతర్జాతీయ క్రికెట్ మండలి సూచించినట్టు హైబ్రిడ్ మోడల్‌కు అంగీకరించాలి. అప్పుడు భారత జట్టు మ్యాచ్‌లు తటస్థ వేదికైన యూఏఈలో జరుగుతాయి. అలా కాదని పీసీబీ మొండికేస్తే టోర్నీని దక్షిణాఫ్రికాకు తరలించేందుకు ఐసీసీ సిద్ధంగా ఉంది. అదే జరిగితే మెగా టోర్నీ ఆతిథ్యం కింద పీసీబీకి ఐసీసీ కేటాయించిన రూ.548 కోట్లు హుష్‌కాకి అయినట్టే.ఆ డబ్బులతో టోర్నీని నిర్వహించడంతో పాటు దేశంలోని స్టేడియాల మరమ్మతులతో పాటు ఆదాయం పెంచుకోవాలనుకున్న పీసీబీ ఆశలు ఆడియాశలు అయినట్టే. షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది ఫిబ్రవరిలో చాంపియన్స్ ట్రోఫీ జరగాలి. కానీ, ప్రస్తుతం నెలకొల్న అనిశ్చితి కారణంగా వేదిక ఖరారైన తర్వాతే పూర్తి స్థాయి షెడ్యూల్‌ను ఐసీసీ విడుదల చేయనుందని సమాచారం.

# విధ్వంసక ఆల్‌రౌండర్‌కు గాయం..

## మళ్లీ జట్టులోకి సీనియర్ పేసర్



తొలి రెండు టీ20ల్లో ఇంగ్లండ్ చేతిలో ఓడిపోయిన వెస్టిండీస్‌కు భారీ షాక్. సిరీస్‌లో కీలకమైన మూడో మ్యాచ్‌తో పాటు సిరీస్ మొత్తానికి స్టార్ ఆల్‌రౌండర్ ఆండ్రూ రస్సెల్ దూరమయ్యాడు. ఎడమ మోకాలి గాయంతో బాధ పడుతున్న రస్సెల్‌కు విశ్రాంతి ఇవ్వడం అనివార్యమైంది. దాంతో, విండీస్ సెలెక్టర్లు అతడి స్థానంలో షమర్ స్ప్రింగర్‌ను స్క్వాడ్‌లోకి తీసుకున్నారు.ఇక.. వన్డే సిరీస్‌లో దురుసు ప్రవర్తనతో రెండు మ్యాచ్‌ల నిషేధానికి గురైన సీనియర్ పేసర్ అల్జారీ జోసెఫ్ (%ూశ్రీఝతీతీఱ జీశీంవజూష్ట్ర%) మళ్లీ జట్టుతో కలిశాడు. యువ పేసర్ షమర్ జోసెఫ్ స్థానంలో అల్జారీ విండీస్ స్క్వాడ్‌లోకి వచ్చాడు.

**విండీస్‌కు చావోరేవో**

వన్డే సిరీస్ గెలుపొందిన కరీబియన్ జట్టుకు ఇంగ్లండ్ పెద్ద ఝలక్ ఇచ్చింది. కెప్టెన్ జోస్ బట్లర్, ఆల్‌రౌండర్ లివింగ్‌స్టోన్‌ల మెరుపులతో వరుసగా రెండు టీ20ల్లో విజయదుందుభి మోగించింది. దాంతో, ఇక సిరీస్ కాపాడుకోవాలంటే చివరి మూడు మ్యాచుల్లో వెస్టిండీస్ కచ్చితంగా గెలవాలి.

## స్పోర్ట్స్

# కోచ్‌గా ‘పాలబుగ్గల’ పార్థీవ్..

## గుజరాత్ బ్యాటింగ్ అదిరిపోయేనా..?:




మాజీ చాంపియన గుజరాత్ టైటాన్స్ 18వ సీజన్‌లో టైటిల్ లక్ష్యంగా సిద్ధమవుతోంది. యువకెరటం శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని జట్టును గాడిన పెట్టేందుకు యాజమాన్యం కొత్త బ్యాటింగ్ కోచ్‌ను నియమించింది. మీడియాలో వస్తున్న కథనాలను నిజం చేస్తూ భారత జట్టు మాజీ వికెట్ కీపర్ పార్థీవ్ పటేల్ కు అసిస్టెంట్, బ్యాటింగ్ కోచ్‌గా బాధ్యతలు అప్పగించింది.ఐపీఎల్‌లో ఆటగాడిగా, ఆపై టాలెంట్ స్కౌట్‌గా ముంబై ఇండియన్స్ జట్టుకు సేవలందించిన పార్థీవ్ ఇక గుజరాత్ బ్యాటింగ్ యూనిట్‌ను చక్కదిద్దనున్నాడు. ‘భారత జట్టు వికెట్ కీపర్‌గా, బ్యాటర్‌గా పార్థీవ్ పటేల్‌కు 17 ఏండ్ల సుదీర్ఘ అనుభవం ఉంది. అతడి అనుభవం, తెలివితేటలను జట్టుకు ఎంతో ఉపయోగపడతాయి అని పార్థీవ్ పటేల్ నియామకాన్ని ఖరారు చేస్తూ గుజరాత్ ఫ్రాంచైజీ ఎక్స్‌లో అధికారికంగా పోస్ట్ పెట్టింది.గుజరాత్ టైటాన్స్ 18వ సీజన్‌కు సన్నద్ధం అవుతున్న వేళ పార్థీవ్ పటేల్ అనుభవం ఆ జట్టుకు ఎంతో ఉపకరించనుంది. పరిస్థితులను వేగంగా అర్థం చేసుకోగల పార్థీవ్.. యువక్రికెటర్లకు మార్గనిర్దేశనం చేయగలడు. అతడి రాకతో గుజరాత్ కోచింగ్ సిబ్బంది బలంగా మారనుంది అని గుజరాత్ వెల్లడించింది. పాలబుగ్గల పార్థీవ్‌కు భారత పిచ్‌లపై చక్కని అవగాహన ఉంది. అతడు 2018లో చివరిసారిగా ఐపీఎల్ ఆడాడు. ఆపై బ్యాటింగ్ కన్సల్టెంట్, కోచ్, టాలెంట్ స్కౌట్.. ఇలా పలు బాధ్యతలు నిర్వర్తించాడు.


**అరంగేట్రంలోనే కప్**

ఐపీఎల్ అరంగేట్రంలోనే కప్ కొట్టిన గుజరాత్ మరుసటి ఏడాదీ ఫైనల్‌కు దూసుకెళ్లింది. తొలిసారి కప్ అందించిన కెప్టెన్ హార్దిక్ పాండ్యా మరోసారి తన మ్యాజిక్ చేసినా జట్టుకు ట్రోఫీ మాత్రం దక్కలేదు. అంతలోనే ముంబై ఇండియన్స్ అతడిని కొనేసి.. కెప్టెన్సీ అప్పగించింది. ఆ పరిస్థితుల్లో గుజరాత్‌కు యువకెరటం శుభ్‌మన్ గిల్ పెద్ద దిక్కయ్యాడు.కెప్టెన్‌గా అనుభవం లేని గిల్ సారథ్యంలో గుజరాత్ 17వ సీజన్‌లో ఆశించిన స్థాయిలో ఆడలేదు. సీనియర్ పేసర్ మహ్మద్ షమీ లేకపోవడం.. ప్రధాన ఆటగాళ్లు సాహా, మిల్లర్, విజయ్ శంకర్‌లు విఫలమవ్వడం.. కెప్టెన్‌గా గిల్‌పై భారం పడడం.. ఇవన్నీ కలిసి గుజరాత్ ప్లే ఆఫ్స్ అవకాశాల్ని దెబ్బ తీశాయి. దాంతో, 18 వ సీజన్‌లో ట్రోఫీ లక్ష్యంగా గుజరాత్ వ్యూహాలు రచిస్తోంది. అందుకు తగ్గట్టే కోచింగ్ టీమ్‌ను బలోపేతం చేసుకుంటోంది.





# అందాలతో అదరగొట్టిన మంచు లక్ష్మి..

సీనియర్ నటుడు మోహన్ బాబు కూతురు మంచు లక్ష్మీ నటిగా, నిర్మాతగా ఇండస్ట్రీలో రాణిస్తున్న విషయం తెలిసిందే. అనగనగా ఓ ధీరుడు అనే సినిమాతో నటిగా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది మంచు లక్ష్మీ. ఈ సినిమాలో విలన్ గా చేసింది. అనగనగా ఓ ధీరుడు సినిమాలో నటనకు గాను ఉత్తమ విలన్ గా నందిపురస్కారం అందుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది ఈ అమ్మడు దొంగల ముఠా,ఊ..కొడతారా ఉలిక్కిపడతారా, కడలి, గుండెల్లో గోదారి, బుడుగు, లక్ష్మీ బాంబ్.. ఇలా చాలా సినిమాలు చేసింది. ఇక తెలుగు సినిమాలతో పాటు తమిళ్ మలయాళ భాషల్లోనూ నటించింది ఈ అమ్మడు. అలాగే వెబ్ సీరీస్ ల్లోనూ నటిస్తుంది మంచు లక్ష్మీ. ఇక ఈ బ్యూటీ సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది మంచు లక్ష్మీ. ఇదిలా ఉంటే ఈ మధ్య మంచు లక్ష్మీ షేర్ చేసే ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. కుర్ర హీరోయిన్స్ కుళ్ళుకునేలా ఫోటోలు షేర్ చేస్తుంది ఈ అందాల భామ. ,మంచు లక్ష్మీ తన గ్లామర్ తో నెటిజన్స్ ను అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలోనే తాజాగా కొన్ని ఫోటోలు వదిలింది. ఈ ఫోటోలు కుర్రకారుకు కిర్రెక్కిస్తున్నాయి. ఈ స్టన్నింగ్ ఫోటోలకు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.



# ముంబైలో అ సినిమా ప్రమోషన్స్.. తెలుగులో మాత్రం నిల్

వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మట్కా'. కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వైర ఎంటర్‌టైన్ మెంట్స్, ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి హై బడ్జెట్ తో నిర్మించారు. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ మూవీ టీజర్, ట్రైలర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జివి ప్రకాష్ కుమార్ కంపోజ్ చేసిన మట్కా ఆల్బమ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'మట్కా' నవంబర్ 14న ప్రేక్షకులు ముందుకు రానుంది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్ దేశవ్యాప్తంగా బాగానే జరుగుతున్న తెలుగు రాష్ట్రాల్లో మాత్రం సరైన రెస్పాన్స్ కరువైంది. ఇంతకీ ఏమైందంటే.పాన్ ఇండియా రిలీజ్ నేపథ్యంలో 'మట్కా' హీరో వరుణ్ తేజ్ ప్రస్తుతం ముంబైలో ప్రమోషన్స్ చేస్తూ బిజీగా ఉన్నాడు. మరోవైపు తెలుగులోనూ ఈ సినిమాకి తెలుగులోనూ భారీగా థియేటర్లు కేటాయించారు. కానీ.. ఈ సినిమాకి అడ్వాన్స్ బుకింగ్స్ పరంగా సరైన రెస్పాన్స్ కనిపించటం లేదు. వరుణ్ గత చిత్రాల ఎఫెక్ట్ ఈ సినిమాపై కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ లో కూడా కేవలం 10% బుకింగ్స్ మాత్రమే జరిగాయి. ఆన్‌లైన్‌లో స్క్రీన్స్ అన్ని ఖాళీగా కనిపిస్తున్నాయి. కాగా వరుణ్ ఈ సినిమాలో నాలుగు షేడ్స్‌లో కనిపిస్తున్నాడు. మౌత్ టాక్ బాగుంటే ఈ సినిమా సూపర్ హిట్ అయ్యే ఛాన్సెస్ ఉన్నాయి 'మట్కా' పీరియాడిక్ డ్రామాగా సిద్ధమైంది. వరుణ్ నాలుగు భిన్నమైన గెటప్పుల్లో కనువిందు చేయనున్నారు. రతన్ ఖత్రి అనే గ్యాంబ్లర్ స్టోరీని ఆధారంగా చేసుకొని ఫిక్షనల్ కథ సిద్ధం చేశామని దర్శకుడు చెప్పారు. "వాసు అనే వ్యక్తి ప్రయాణమే ఈ కథ. 1958లో చిన్నతనంలోనే శరణార్థిగా బర్మా నుంచి వైజాగ్‌కు వస్తాడు. అక్కడి నుంచి ఒక్కో మెట్టు ఎక్కుతూ 'మట్కా' కింగ్‌లా ఎలా మారాడనేది కథ"



# కంగువా స్పెషల్ షోకు సర్కార్ అనుమతి

దర్శకుడు సిరుత్తై శివ – హీరో సూర్య కాంబినేషన్‌లో రూపొందిన 'కంగువా' చిత్రం ఈ నెల 14వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానున్న నేపథ్యంలో అదనపు ఆట (స్పెషల్ షో)కు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రోజూ ప్రదర్శించే నాలుగు ఆటలతో పాటు అదనంగా మరో ఆట వేసేందుకు అంగీకారం తెలిపింది. అయితే, తొలి షో ఉదయం 9 గంటలకు, చివరి ఆట అర్ధరాత్రి 2 గంటల్లోపు ప్రదర్శించుకోవచ్చని ప్రభుత్వం ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. స్టూడియో గ్రీన్ పతాకంపై కేఈ జ్ఞానవేల్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కించిన ఈ చిత్రాన్ని తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ సహా ఏకంగా పదికిపైగా భాషల్లో విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్పెషల్ షో ప్రదర్శనకు అనుమతివ్వాలంటూ నిర్మాణ సంస్థ చేసిన విజ్ఞప్తికి తమిళ నాడు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, ఒక్క రోజు మాత్రమే అదనపు ఆట ప్రదర్శించుకునేందుకు అనుమతిచ్చింది. ఇటీవల ఏ సినిమాకు కూడా తమిళనాడు ప్రభుత్వం అదనపు షోలకు అనుమతి ఇవ్వలేదు. ఒక థియేటర్‌లో బెనిఫిట్ షో జరిగిన యాక్సిడెంట్ తర్వాత, తమిళనాడు ప్రభుత్వం అదనపు షోలకు అనుమతి నిరాకరిస్తూ వస్తోంది. పెద్ద హీరోలు రజనీకాంత్, కమల్ హాసన్, విజయ్ వంటి వారి సినిమాలకు కూడా అదనపు షోలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. ఇంతకు ముందు వచ్చిన విజయ్ 'ది గోట్' సినిమాకు మాత్రం ఉదయం 9 గంటల ఆటలకు అనుమతి ఇచ్చారు. ఇప్పుడు సూర్య సినిమాకు ఉదయం 9 గంటల ఆటతో పాటు రాత్రి 2 గంటల లోపు మరో ఆటను ప్రదర్శించుకునేలా అనుమతి ఇవ్వడం విశేషం. అయితే, అనుమతి ఇచ్చినప్పటికీ అది ఒక్క రోజుకే పరిమితం చేయడం గమనార్హం. అలాగే ఎర్లీ మార్నింగ్ షోలకు కూడా ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. ఇదిలా ఉంటే, పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తెలంగాణ రాష్ట్రాల్లో మాత్రం 'కంగువా' తొలి ఆట తెల్లవారు జామున 4 గంటలకే ప్రదర్శించనున్నారు. తమిళనాడులో మాత్రం ఇలాంటి అనుమతి లభించలేదు.

# వరుస సినిమాలు ప్లాన్ చేసిన నేషనల్ క్రష్.!



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న సూపర్ ఫామ్‌లో ఉన్నారు. ప్రజెంట్ వరుస షూటింగ్స్‌తో బిజీగా ఉన్న ఈ బ్యూటీ వరుస రిలీజ్‌లకు రెడీ అవుతున్నారు.నెక్ట్స్ ఇయర్ ఏకంగా ఆరు రిలీజ్‌లు ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నారు నేషనల్ క్రష్. లాస్ట్ ఇయర్ రిలీజ్ అయిన యానిమల్ తరువాత స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న మళ్లీ తెర మీద కనిపించలేదు.అన్ని సినిమాలు షూటింగ్ స్టేజ్‌లోనే ఉండటంతో సిల్వర్ స్క్రీన్ మీద శ్రీవల్లికి కాస్త గ్యాప్ వచ్చింది. అందుకే అప్ కమింగ్ సినిమాలతో ఆ గ్యాప్‌ను కవర్ చేసేలా ప్లాన్ చేస్తున్నారు రష్మిక.డిసెంబర్ 5న మరోసారి శ్రీవల్లిగా తెర మీద సందడి చేసేందుకు రెడీ అవుతున్నారు. మోస్ట్ అవెయిటెడ్ పాన్ ఇండియా మూవీ పుష్ప 2 ప్రమోషన్స్ ఆల్రెడీ స్టార్ట్ అయ్యాయి.డిసెంబర్‌లో ఈ క్రేజీ మూవీతో ఆడియన్స్ ముందుకు వస్తున్నారు రష్మిక. ఆ తరువాత బాలీవుడ్ మూవీ ఛావా రిలీజ్ కానుంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమాను నెక్ట్స్ ఇయర్ సమ్మర్‌లో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు.ధనుష్, నాగార్జున లీడ్ రోల్‌లో తెరకెక్కుతున్న కుబేర సినిమాలోనూ రష్మిక హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమా కూడా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.ఛావాతో పాటు బాలీవుడ్‌లో మరో రెండు ప్రాజెక్ట్స్ చేస్తున్నారు రష్మిక. సల్మాన్ ఖాన్ హీరోగా తెరకెక్కుతున్న సికందర్‌ను ఈద్‌కు రిలీజ్ చేస్తామని ఇప్పటికే ప్రకటించింది యూనిట్.స్త్రీ 2 మేకర్స్ రూపొందిస్తున్న హారర్ మూవీ థామ త్వరలో సెట్స్ మీదకు వెళ్లనుంది. ఈ సినిమాలన్ని కూడా వచ్చే ఏడాదే ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నాయి.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492